ఆంధ్రజ్యోతి





పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక

27న..





- 3న నోటిఫికేషన్.. సత్వరమే అమల్లోకి కోడ్
- కేఎస్ లక్ష్మణరావు పదవీకాలం మార్చి 29తో ముగింపు

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ని ప్రకటించింది. ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పదవీకాలం మార్చి 29తో ముగియనుండటంతో ఆ లోపు ఎన్నిక నిర్వహణకు ఉపక్రమించింది. కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి ప్ర ఫుల్ అవాస్తి జారీ చేసిన ప్రకటనని ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్‌యాదవ్ జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ నాగలక్ష్మికి పంపారు. ఎన్నికల కోడ్ సత్వ రమే అమల్లోకి వస్తుందని, జనరల్ ఎలక్షన్‌కు ఏవిధంగా అయితే ప్రవర్తనా నియమావళి ఉంటుందో యథా తథంగా ఎమ్మెల్సీ ఎన్నికకు కూడా అమలవుతుందని సీఈవో స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నెల 3న సోమవారం విడుదల చేయనుండగా ఆ రోజు నుంచి పదో తేదీ వరకు నామినేషన్లను అధికారులు స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 27 పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనున్నది. కాగా కాగా ఎన్నికల ప్రక్రియ మార్చి 8తో ముగియనున్నది.

షెడ్యూల్ ఇలా..

- నోటిఫికేషన్ : ఫిబ్రవరి 3(సోమవారం)
- నామినేషన్ల దాఖలు : ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు
- నామినేషన్ల పరిశీలన : ఫిబ్రవరి 11
- నామినేషన్ల ఉపసంహరణకు గడువు : ఫిబ్రవరి 13
- పోలింగ్ తేదీ : ఫిబ్రవరి 27
- ఓట్ల లెక్కింపు : మార్చి 3

ఎన్నికల కోడ్ అమలులో ఉండే జిల్లాలు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని అన్ని ని యోజక వర్గాలతో పాటు బాపట్ల జిల్లాలోని వేమూరు, కొల్లూరు, చుండూరు, భట్టి ప్రోలు, అమర్తలూరు, నిజాంప ట్నం, నగరం, చెరుకుపల్లి, రేపల్లె, బాపట్ల, పిట్టలవా నిపాలెం,కర్లపాలెం మండలాల్లో

(మిగతా 8వ పేజీలో)





8

నమ్మకమైన సేవకు ప్రతిఫలం ఆనందమే

- బైబిల్ మిషన్ అధ్యక్షుడు జె.శామ్యూల్ కిరణ్
- ముగిసిన బైబిల్ మిషన్ మహోత్సవాలు

జాగా.. జాప్యం

ప్రభుత్వం మారింది.. పేరు మారింది.. అయినా అల్పాదాయవర్గాల వారి ఇంటి కల నెరవేరడం లేదు. జాగా వస్తోంది.. ఇల్లు కట్టుకుందాం.. అద్దె కష్టాల నుంచి బయట పడదామనుకున్న దరఖాస్తుదారులు ఏళ్లుగా ఎదురుచూపులతో ఉన్నారు. వైసీపీ ప్రభు త్వం జగనన్న స్మార్ట్‌సిటీల పేరుతో హడావుడి చేయగా కూటమి ప్రభుత్వం దానిని ఎన్టీఆర్ స్మార్ట్‌సిటీగా పేరు మార్చడం తోనే సరి పెట్టింది. బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు ఆకాశాన్నంటుతుండగా.. సామా న్యులు స్థలాలు కొనుగోలు చేయ లేకపో తున్నారు. ఈ పరిస్థితుల్లో తక్కువ ధరకు ప్రభుత్వం అందజేసే స్మార్ట్‌సిటీల్లో ఇంటి స్థలాల కోసం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో 28,416 మంది దరఖాస్తులు చేసుకుని ఎదురు చూస్తు న్నారు. అయితే ఇంతవరకు స్మార్ట్‌సిటీల భూ సేకరణ దశ దాటలేదు. స్థలాల సేకరణ.. లేఅవుట్ల ఏర్పాటు.. ధర నిర్ణయం.. ప్లాట్ల కేటాయింపు.. ఎప్పటికి జరుగు తుందనేది తెలియడంలేదు. ఇటీవల మంత్రి నారా యణ ఎన్టీఆర్ స్మార్ట్ సిటీలపై సమీక్షించి ప్రక్రియ వేగవంతం చేయమని ఆదేశించినా అధికారుల్లో కదలిక కానరావడంలేదు.



హడావుడితో స్మార్ట్‌సిటీలు సరి

- అల్పాదాయవర్గాల కల నెరవేరేదెన్నడో?
- నెలలు గడుస్తున్నా ప్రారంభంకాని భూ సేకరణ
- గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో
- 28,416 దరఖాస్తులు
- మంత్రి నారాయణ సమీక్షించినా వేగవంతం కాని ప్రక్రియ

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

స్థలం కొని ఇల్లు కట్టుకోవాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్యులకు అసాధ్యం. ఈ పరిస్థితుల్లో అల్పాదాయ వర్గాలకు తక్కువ ధరలకే స్థలాలు ఇస్తామంటూ గత వైసీపీ ప్రభుత్వం జగనన్న స్మార్ట్‌సిటీల పేరుతో హడావుడి చేసింది. తక్కువ ధరకు ప్రభుత్వం స్థలం ఇస్తుందని అందులో ఇల్లు కట్టుకోవచ్చని ఎందరో ఆశపడ్డారు. వేలాది మంది మధ్య తరగతి వర్గాలు ఇంటి జాగా కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే నాటి వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకటనకే పరిమితమైంది. భూ సేక రణ జరగలేదు.. లేఅవుట్ల ఏర్పాటు చేయలేదు. స్థలాలు వస్తాయని ఆశించిన వారికి నాటి ప్రభుత్వ తీరుతో దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జగనన్న స్మార్ట్ సిటీల పేరును ఎన్టీఆర్ స్మార్ట్‌సిటీలుగా పేరు మా ర్చింది. కూటమి ప్రభు త్వంలో తమకు తప్ప నిసరిగా స్థలాలు వస్తా యని దరఖాస్తుదారులు ఆశ లు పెట్టుకున్నారు. అయితే నెల లు గడుస్తున్నా వారి కల నెరవేర లేదు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 28,416 మంది ఇంటి స్థలం కోసం ఎదురు చూస్తున్నారు. స్థలాల కేటాయింపును మూడు విభాగాలుగా విభజించి దరఖాస్తులు స్వీకరించారు. 150 చదరపు గజాల స్థలాల కోసం 9,361 మంది, 200 చదరపు గజాల కోసం 8,228 మంది, 240 చదరపు గజాల కోసం 10,827 మంది దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపాల్టీల వారీగా దరఖాస్తుదారుల జాబితాలను సిద్ధం చేశారు. స్థలాలను సేకరించి లేఅవుట్లు ఏర్పాటు చేసిన అనంతరం దరఖాస్తుదారులకు ప్లాట్లను ప్రభుత్వం విక్రయించాలి. అయితే ఇంకా భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కాలేదు. లేఅవుట్ల ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంతో వారు నిరాశకు లోనవుతున్నారు.

మునిసిపాల్టీ	దరఖాస్తుల సంఖ్య
బాపట్ల	3,171
చిలకలూరిపేట	651
గుంటూరు	9,614
మాచర్ల	436
మంగళగిరి	1,344
నరసరావుపేట	1,864
పొన్నూరు	531
రేపల్లె	1,066
సత్తెనపల్లి	346
తాడేపల్లి	2,065
తెనాలి	2,962
వినుకొండ	608
దాచేపల్లి	56
గురజాల	21
అద్దంకి	1,104
చీరాల	2,095
మొత్తం	28,416


నిర్ణయంతోనే సరి

పురపాలక సంఘాల్లో కొత్తగా లేఅవుట్లు వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం భూ బ్యాంకు ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ నేపథ్యం లో కొత్త లేఅవుట్లు ఏర్పాటుకు అర్బన్ డెవలప్ మెంట్ అథార్టీ లకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఇప్పటి వరకు ఏ ఒక్క మున్సిపాల్టీ పరిధిలో లేఅవుట్లు ఏర్పా టు చేయలేదు. గత నెలలో మున్సిపల్ శాఖ మంత్రి నారా యణ ఎన్టీఆర్ స్మార్ట్‌సిటీల లేఅవుట్లపై సమీక్షించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదే శించారు. అయితే ఇంతవరకు అధికారుల్లో కదలిక లేదు.

కోటప్పకొండ తిరునాళ్లకు పటిష్ట ఏర్పాట్లు

- తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్షలో కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా కోటప్ప కొండలో 26న జరిగి శ్రీత్రికోటేశ్వరస్వామి తిరునాళ్లకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలి పారు. తిరునాళ్ల ఏర్పాట్లపై కోటప్పకొండలో బుధ వారం కలెక్టర్ సమీక్షించారు. తిరునాళ్లలో ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు, భక్తులకు అసౌక ర్యం కలగని రీతిలో ఏర్పాట్లు చేయాలని అధికా రులను ఆదేశించారు. తాగునీరు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎండ తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. నడక మార్గంలో టెంట్లు వేయడం తోపాటు ప్రతి 100 మీటర్లకు తాగునీటి వసతి



సమావేశంలో కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్, ఈవో చంద్రశేఖరరావు

ఏర్పాటు చేయాలన్నారు. కొండకు వచ్చే ప్రభలకు ఇబ్బంది లేకుండా హై టెన్షన్ తీగల వద్ద ఏర్పాట్లు చూడాలన్నారు. ఘాట్‌కు అనువైన బస్సులను మాత్రమే వినియోగించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఘాట్ రోడ్డు ద్వారా భక్తులకు అనుమతి లేదని, మెట్ల మార్గం ద్వారా మాత్రమే అనుమతిస్తామన్నారు. తప్పిపోయినప్పుడు గుర్తిం చేలా చిన్న పిల్లల చేతికి ట్యాగ్‌లు ఏర్పాటు చేయా లన్నారు. క్యూల నిర్వహణ, గుర్తింపు చిహ్నాలు, స్వామి ప్రసాదాల విషయంలో విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, 108 వాహనాలను అందు బాటులో ఉంచాలన్నారు. స్కౌట్ క్యాడెట్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. జేసీ సూరజ్ గనోరే, దేవదాయశాఖ ఏసీ చంద్రకుమార్, ఈవో చంద్రశేఖరరావు, ట్రస్టీ రామకృష్ణ కొండల రావు, ఆర్డీవో మాధవీలత, జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

భూ విలువలు.. పెరిగాయ్



- వాణిజ్య ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ చార్జీల పెరుగుదల
- సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో మోస్తరుగా పెంపు
- రేపటి నుంచి అమల్లోకి నూతన మార్కెట్ విలువలు

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ భూ విలువలు పెరిగాయి.. పెరిగిన రిజిస్ట్రేషన్ చార్జీలు శని వారం నుంచి అమల్లోకి రానున్నాయి. అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో పది నుంచి 20 శాతం వరకు మార్కెట్ విలువలు పెంచారు. సెమీఅర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఓ మోస్తరుగా చార్జీలను పెంచారు. వాణిజ్య ప్రాంతాల్లో, ధనికవర్గాలు నివాసం ఉండే రెసిడెన్షియల్ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను గజానికి 10 నుంచి 15 వేల వరకు పెంచారు. పెరిగిన మార్కెట్ విలువలను పరిశీలిస్తే..

మంగళగిరి పరిధిలో భారీగా..

రాజధాని సమీపంలోని మంగళగిరి ప్రాంతంలో భూ ముల మార్కెట్ విలువలను భారీగానే పెంచారు. తాడేపల్లి పరిధిలో మార్కెట్ విలువ గజం ఇప్పటి వరకు తక్కువలో 5 వేల 500 ఉంది. అయితే దాన్ని ఏకంగా 10 వేలకు పెంచారు. ఎక్కువగా 15 వేలు ఉంటే దానిని కూడా రూ.30 వేలకు పెంచారు. మంగళగిరిలో అతి తక్కువ గజం 6 వేలు ఉండగా దానిని ప్రస్తుతం 10 వేలకు పెంచారు. అత్యధికంగా గజం 24 వేలు ఉంటే దానిని ఏకంగా రూ.40 వేలకు పెంచారు. ఆత్మకూరు ప్రాంతంలో తక్కువగా గజం 5 వేలు ఉంటే దానిని ఎనిమిది వేలకు పెంచారు. ఎక్కువగా 8 వేలు ఉంటే దానిని పదివేలకు పెంచారు.

తెనాలి ప్రాంతంలో..

తెనాలి పట్టణంలోనూ భూముల మార్కెట్లలో కొన్ని వ్యాపార వాణిజ్య ప్రాంతాల్లో భారీగా పెంచారు. గాంధీనగర్లో తక్కువ 20 వేలు ఉంటే దానిని 24 వేలకు పెంచారు అత్యధికంగా 50 వేలు ఉంటే దానిని 60 వేలకు పెంచారు గంగానమ్మపేటలో తక్కువ 20 వేలు ఉంటే దానిని 25 వేలకు, ఎక్కువ 50 వేలు ఉంటే దానిని 60 వేలకు పెంచారు. మార్కెట్ ఏరియాలో తక్కువగా 25 వేలు ఉంటే దానిని 30 వేలకు, అత్యధిక స్థాయిలో 50 వేలు ఉంటే దానిని 60 వేలకు పెంచారు.

నరసరావుపేటలోనూ స్వల్పం..

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావు పేటలోను ఈ దఫా స్వల్పంగానే భూముల మార్కెట్ విలువ లు పెంచారు. రైల్వేస్టేషన్ రోడ్డులో తక్కువగా 19వేల 500 ఉంటే దానిని 21 వేలకు, అత్యధికంగా 78 వేలు ఉంటే దానిని 80 వేలకి పెంచారు. సత్తెనపల్లి రోడ్డులో తక్కువగా 32 వేల 500 ఉంటే దానిని 35 వేలు, అత్యధికంగా 52 వేలు ఉంటే దానిని 57 వేలకు పెంచారు. చిలకలూరిపేట రోడ్డులో తక్కువగా 39 వేలు ఉంటే దానిని 42 వేలకు, ఎక్కువగా 78 వేలు ఉంటే దానిని 80 వేలకు పెంచారు.

చీరాలలోనూ పెరిగాయి..

చీరాలలోను భూముల మార్కెట్ విలువలను పెంచా రు. ఆంజనేయస్వామి దేవాలయం రోడ్డు, ఊటుకూరి వారి వీధి ప్రాంతంలో భూమి మార్కెట్ విలువ తక్కువలో 5 వేలు ఉంటే దానిని 7 వేలు పెంచారు. అత్యధికంగా 16 వేలు ఉంటే 20 వేలకు పెంచారు. సంతబజారు, గంజిపాలెం ప్రాంతాల్లో తక్కువగా 10 వేలు ఉంటే దానిని 12 వేలకు, ఎక్కువ 24 వేలు ఉంటే 35 వేలకు పెంచారు.

బాపట్ల పట్టణంలో..

జిల్లా కేంద్రమైన బాపట్లలోని పలు ప్రాంతాల్లో మార్కెట్ విలువలు స్వల్పంగా పెరిగాయి. జీబీసీ రోడ్డులో తక్కువగా 9 వేలు ఉంటే దానిని 13 వేల పెంచారు. అత్యధికంగా 25 వేలు ఉంటే దానిని 32 వేలకు పెం చారు. ఆఫీసర్స్ క్లబ్ రోడ్డులో తక్కువగా 8 వేలు ఉంటే దానిని 12 వేలకు, ఎక్కువగా ఉన్న 22 వేలను నాలుగు వేలు తగ్గించి 18 వేలకు కుదించారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రి రోడ్డులో తక్కువగా 7 వేలు ఉంటే దానిని 9 వేల 500కు పెంచారు. ఇప్పటివరకు అత్యధికంగా ఉన్న 13 వేలను 16 వేలకు పెంచారు.

గుంటూరులో.. గజం 95 వేలు

గుంటూరులోని బ్రాడీపేటలో గజం మార్కెట్ విలువ ఇప్పటి వరకు రూ.84 వేలుగా ఉంది. తాజాగా ఆ విలువను రూ.95 వేలకు పెంచారు. తక్కువలో గజం రూ.38 వేలు ఉండగా దానిని రూ.42 వేలకు పెంచారు. బ్రాడీపేటలో అతి తక్కువ గజం 36 వేలు ఉండగా దానిని 38 వేలకు పెంచారు. విద్యానగర్, వికాస్‌నగర్, హరిహర మహల్ రోడ్లలో తక్కువగా 32 వేలు, అత్యధికంగా 38 వేలు ఉండగా, అక్కడ తాజాగా తక్కువగా 35 వేలకు, ఎక్కువగా 40 వేలకు పెంచారు. బృందావన్ గార్డెన్స్ ప్రాంతంలో ఇప్పటి వరకు తక్కువగా 34 వేలు, అధికంగా రూ.39 వేలు ఉండగా దానిని 35 వేలు, 40 వేలు చేశారు. కృష్ణనగర్‌లో తక్కువ 33 వేలు ఉంటే దానిని 34 వేలకు పెంచారు. అత్యధికంగా 36 వేలు ఉంటే 37 వేలకు పెంచారు. పట్టాభిపురంలో తక్కువగా గజం 34 వేలు ఉంటే అక్కడ కూడా 35 వేలకు పెంచారు. ఎక్కువగా 36 వేలు ఉంటే దానిని 37 వేలకు పెంచారు.

రేపల్లెలో స్వల్పంగా..

రేపల్లెలో స్వల్పంగానే భూముల మార్కెట్ విలువలను పెంచారు. రైల్వేస్టేషన్ రోడ్డులో ప్రస్తుతం తక్కువగా 17 వేలు ఉంటే దానిని 18 వేలకు పెంచారు. అత్యధికంగా 25 వేలు ఉంటే దానిని 26 వేల 500 కు పెంచారు. ఉప్పూడి రోడ్డులో తక్కువ 13 వేలు ఉంటే దానిని 18 వేలకు, అత్యధికంగా 25 వేలు ఉంటే దానిని 26, వేల 500కు పెంచారు. రామకోటిపేటలో తక్కువగా 17 వేలు ఉంటే 18 వేలు, అత్యధికంగా 25 వేలు ఉంటే దానిని 26 వేల 500కు పెంచారు.

చిలకలూరిపేటలో..

చిలకలూరిపేటలోని కృష్ణమహల్ రోడ్డులో అతి తక్కువగా 17 వేలు ఉంటే దానిని 19 వేలకు పెంచారు. అత్యధికంగా 25, వేల 500 ఉంటే దానిని అంతేఉంచారు. నరసరావుపేట రోడ్డులో తక్కువగా 5 వేలు ఉంటే 6 వేలకు, ఎక్కువగా 7 వేల200 ఉంటే 8 వేలకు పెంచారు. చీరాల నుంచి నరసరావుపేట వెళ్లే రోడ్డులో తక్కువగా 15 వేలు ఉంటే దానిని 16 వేల 500, అత్యధికంగా 15 వేలు ఉండగా దానిని 16 వేల 500కు పెంచారు.


సత్తెనపల్లిలో భారీగా..

సత్తెనపల్లి పట్టణంలో భూముల మార్కెట్ విలువల ను భారీగా పెంచారు. మెయిన్ రోడ్డులో ప్రస్తుతం అతి తక్కువ ధర 3వేల 600 దానిని 4వేల 500కు పెంచారు. అత్యధికంగా 22 వేల 500 ఉంటే దానిని ఏకంగా 46 వేలకు పెంచారు. రైల్వే స్టేషన్‌రోడ్డులోని పశ్చిమ వైపు తక్కువగా గజం 8 వేల 200 ఉంటే దానిని 10 వేలకు పెంచారు. ఎక్కువగా 46 వేలు ఉంటే దానిని 50వేలకు పెంచారు. కట్టమూరు వారి వీధి మెయిన్ రోడ్డులో తక్కువగా 8 వేల 200 ఉంటే దానిని పదివేలకు, అత్యధికంగా 22 వేల 500 ఉంటే 30వేలకు పెంచారు.

నేరాల నియంత్రణకు.. సీసీ కెమేరాలు

- నేరగాళ్లలో నేరాల ఆలోచన రాకుండా చేయడమే లక్ష్యం
- దేశంలో మొదటిసారిగా పల్నాడులో డిజిటల్ బారికేడింగ్
- నరసరావుపేటలో వివిధ విభాగాల ప్రారంభోత్సవంలో డీజీపీ తిరుమలరావు

నరసరావుపేట లీగల్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): నేరాలు చేయాలనే ఉద్దేశం నేరస్తులకు రాకూడదనేది పోలీ సుల ప్రథమ లక్ష్యం. అందుకోసం ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నాం. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమేరాలను అమరుస్తున్నాం..' అని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. డాగ్‌స్క్వాడ్, డ్రోన్లు, సీసీ కెమెరాలు, డిజిటల్ బారికేడింగ్ విభాగాలను నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం డీజీపీ ప్రారం భించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గౌరవ వంద నం సమర్పించారు. ఎస్పీ కార్యాలయంలో డీజీపీ మొక్కలు నాటారు. నూతనంగా నిర్మించిన పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక కార్యాలయంలో పోలీస్ అధికారులు, మీడియా ప్రతినిధులతో డీజీపీ మాట్లాడారు. దాతలు ముందుకు వచ్చి వారి ప్రాంతాల్లో సీసీ



నరసరావుపేటలో డిజిటల్ బారికేడ్లను ప్రారంభిస్తున్న డీజీపీ ద్వారకా తిరుమలరావు.

కెమేరాలను అమర్చుకోవాలన్నారు. నేరం జరిగిన తర్వాత దాన్ని ఛేదించడం కాకుండా ముందస్తుగానే దానిని నియం త్రించే చర్యలు అవసరమన్నారు. సీసీ కెమేరాల సహా యంతో నిఘా ఏర్పాట్లు చేస్తూ నేరాలు తగ్గుతాయన్నారు. సీసీ కెమేరాలను అనుసంధానం చేసి సంబంధిత పోలీ స్‌స్టేషన్, కమాండ్ కంట్రోల్ భవనం నుంచి పరిశీలిస్తూ తగిన ఆదేశాలు జారీ చేయవచ్చన్నారు. నేర పరిశోధనకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల సబ్ డివిజన్‌కు 5 డ్రోన్ల చొప్పున కేటాయించినట్లు చెప్పారు. దేశంలోనే మొద టిసారిగా డిజిటల్ బారికేడింగ్‌ను పల్నాడు జిల్లాలో ఏర్పా టు చేసినట్లు డీజీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుం టూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠత్రిపాఠి, ఎస్పీ కంచి శ్రీని వాసరావు, కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్‌గనోరే, నర సరావుపేట ఆర్డీవో, తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల

- రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.770

పెదకాకాని, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (దూర విద్యా కేంద్రం) గతేడాది అక్టోబరు, నవంబరు నెలల్లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేశారు. దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు కార్యాలయంలో ఫలితాలు విడుదలయ్యాయి. ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాల్లో బీఏ, బీకాం (జనరల్), (కంప్యూటర్ అప్లికేషన్స్) ఒకటి, రెండు, మూడో సెమిస్టర్‌ల రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దూరవిద్య కేంద్రం పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయ్యద్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ పరీక్షల ఫలితాలకు సంబంధించి అభ్యర్థులు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఫిబ్రవరి 11వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.770 చెల్లించి ఫిబ్రవరి 14వ తేదీలోగా దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి దరఖాస్తు అందేలా పంపాలని సూచించారు. కార్యక్రమంలో దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి, సీటీ ఏ నిర్మల, సూపరింటెండెంట్ నేలపాటి నాగేశ్వరరావు, ఎల్‌ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

9వ ఏషియన్ పోటీలకు చంద్రమౌళి ఎంపిక


చంద్రమౌళిని అభినందిస్తున్న శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎండీ గిరీష

గుంటూరు(తూర్పు), జనవరి 29(ఆంధ్రజ్యోతి): చైనాలోని హర్బిన్‌లో ఫిబ్రవరిలో జరిగే 9వ ఏషియన్ శీతాకాల పోటీలకు ఐస్ స్కేటింగ్ విభాగంలో రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి భారత జట్టుకు ఎంపికైయ్యారు. వైజాగ్‌కు చెందిన చంద్రమౌళి ప్రస్తుతం గుంటూరులో శిక్షణ పొందుతున్నాడు. ఈ సందర్భంగా ఏషియన్ పోటీలకు ఎంపికైన చంద్రమౌళిని బుధవారం శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడు, ఎండీ గిరీషలు ప్రత్యేకంగా అభినందించారు. దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాజా, మురళి, అబ్దుల్ హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రతిష్ఠకు సంబంధించిన ఎన్నికలు ఇవి

- పార్టీలు ఆలపాటి త్యాగాన్ని మరువకూడదు
- కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాలో జరగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కేవలం ఆలపాటికి సంబంధించినవి ఏమాత్రం కాదనీ, అవి మూడు పార్టీల ప్రతిష్ఠకు సంబంధించిన ఎన్నికలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ బుధవారం మూడు పార్టీల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, టీడీపీ జోన్- 5 ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన రాష్ట్ర నాయకుడు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఎమ్మెల్సీగా ఆలపాటి విజయం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో 29 రోజుల్లో మొత్తం ఓటర్లను కలిసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తెనాలి నియోజకవర్గంలో ఆలపాటి చేసిన కృషి మరువరాదని కూటమి పార్టీలకు ఆయన గుర్తుచేశారు. ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మూడు పార్టీలపై ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 70 శాతం ఓట్లు మాత్రమే నమోదయ్యాయని, మిగిలిన ఓట్లు కూడా గడువు తేదీలోపు నమోదయ్యేలా కృషి చేయాలని తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు కూటమి ప్రభుత్వ ఏడునెలల పాలనపై ప్రజలు చెప్పే అభిప్రాయమని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ ఆలపాటి గెలుపు కోసం మూడు పార్టీలు కలిసి పనిచేస్తామని చెప్పారు. చిట్టాబత్తిన శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, వడ్రాణం హరిబాబు, నిమ్మల శేషయ్య, అడక శ్రీనివాసరావు, వేములకొండ శ్రీనివాస్, మన్నవ వంశీకృష్ణ, దామచర్ల జనార్ధనరావు, బొబ్బిలి రామారావు పాల్గొన్నారు.

మిర్చి రైతుల సమస్యల పరిష్కారానికి సీఎం హామీ

- ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం వ్యాప్తంగా, ప్రధానంగా ఉమ్మడి గుంటూరు జిల్లా మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు బుధవారం తెలిపారు. ఇందుకు సబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారన్నారు. ఈ నెల 12న సీఎంకు మిర్చి రైతుల సమస్యలపై లేఖ రాయటంతో పాటు, మంగళవారం జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మరోమారు సీఎం దృష్టికి మిర్చి రైతుల సమస్యలను తీసుకెళ్లినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, మార్కెట్ ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారనీ, మిర్చి ధరల క్షీణత, ఉత్పత్తి వ్యయాలు, తెగుళ్ల ప్రభావం వంటి అంశాలపై సమగ్ర పరిష్కార చర్యలు త్వరలోనే అమలులోకి రానున్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోల్చి ఈ మిర్చి వంగడాలకు క్వింటాలుకి సగటు ధర సగానికి పైగా తగ్గిందని, ప్రీ-సీజన్ అమ్మకాల సమయంలో ఈ గణనీయమైన తగ్గుదల ఉంటుందని, ఫిబ్రవరి చివరి నాటికి ప్రధాన పంట సీజన్ అంచనా వేయనుండటంతో, క్వింటాలుకు ఈ నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని, ఫలితంగా ఒక్కో రైతుకు ఎకరాకు సగటున రూ.60 వేల వరకు నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని సీఎంకి ఎంపీ లావు వివరించారు. ప్రపంచ మార్కెట్లో మార్పుల కారణంగా మిర్చి ఎగుమతులు తగ్గి రైతులపై ప్రతికూల ప్రభావం పడిందని, బ్లాక్ థ్రిప్స్ వ్యాధి ప్రభావంతో కొత్త తెగులు వల్ల పంట దిగుబడి తగ్గడంతో రైతుల ఆదాయం మరింత దెబ్బతిందని వివరించారు. ఎరువులు, పురుగు మందుల ధరల పెరుగుదలతో రైతులకు పెట్టుబడుల భారం పెరిగిదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఆయన తక్షణమే వ్యవసాయ, మార్కెటింగ్, వాణిజ్య శాఖలను అప్రమత్తం చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. మిర్చి రైతులకు మేలు చేయడంతో పాటు వారి భవిష్యత్తును కాపాడేందుకు సీఎం స్పష్టంగా హామీ ఇచ్చారని ఎంపీ లావు తెలిపారు.

జగన్ అప్పులు.. రాష్ట్రానికి తిప్పలు

- ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): స్వార్థ రాజకీయాల కోసం జగన్ ఆర్థిక విధ్వంసం సృష్టించారని, 2014-19లో చంద్రబాబు వేసిన పునాదులను జగన్ కుప్పకూల్చారని, లక్ష కోట్లు అప్పు ఎందుకు తెచ్చారో, ఏం చేశారో తెలియని దుస్థితి నెలకొందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటైన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఎన్టీఆర్ వైద్యసేవ, ధాన్యం బకాయిలు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెల్లించారని, జగన్ అప్పులు రాష్ట్రానికి తిప్పలు తెచ్చాయని అన్నారు. అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. జగన్ చేసిన అప్పులకు నేడు రాష్ట్రంలో వచ్చే ఆదాయం అప్పులకు, వడ్డీకి సరిపోవడం లేదన్నారు. చేసిందంత చేసి ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాధనాన్ని అమరావతి, పోలవరం, పెన్నానదుల అనుసంధానికి సీఎం ఖర్చు పెడుతున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాపత్రయం పడుతున్నారని అన్నారు. వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, పార్టీ నూజండ్ల మండల అధ్యక్షుడు మీసాల మురళి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో రాష్ట్రం దివాళా తీసింది

- టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పు, ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, లక్షా 40 వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లింపు భారం రాష్ట్ర ఖజానాపై పడిందన్నారు. గడిచిన ఏడు నెలలో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇలా మొత్తం వైసీపీ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.450 కోట్లు, చిక్కిలు, కోడిగుడ్లు రూ.256 కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1800 కోట్లు, ఉద్యోగులకు బకాయిలు రూ.20 వేల కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ.19 వేల కోట్లు, గృహనిర్మాణం బకాయిలు రూ.7800 కోట్లు, ఉపాధి హామీ బకాయిలు రూ.2100 కోట్లు, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెట్టిన మొత్తం బకాయిలు రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయని, ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా బకాయిలు పెట్టలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి విలాసాలు, జల్సాలకు రూ.19,871.35 కోట్లు ప్రభుత్వ ధనం దుబారా చేశారన్నారు. రుషికొండపై విలాసవంతమైన భవనాల నిర్మాణానికి రూ.600 కోట్లు, ప్రకటనల పేరుతో సాక్షి దినపత్రికకు దోచిపెట్టిన మొత్తం రూ.500 కోట్లు అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నిర్వహణకు ప్రజాధనం రూ.15.20 కోట్లు, పట్టాదారు పాస్‌పుస్తకాలపై జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలకు రూ.13 కోట్లు ఖర్చు చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు కొల్లగొట్టారని అన్నారు.

లక్షల కోట్ల అప్పుతో అభివృద్ధి శూన్యం

- ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): గడిచిన వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసేలా జగన్ పరిపాలించాడని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి జగన్ ప్రభుత్వం చెల్లించకుండా ఉన్న రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని యరపతినేని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి చేసిన అప్పుల వల్ల ఏడాదికి రూ.71 వేల కోట్ల అసలు, వడ్డీ కూటమి ప్రభుత్వానికి గుదిబండగా మారిందన్నారు. సెంటు పట్టాల పేరుతో రూ. 7 వేల కోట్లు, రేషన్ బియ్యం దోపిడీలో రూ. 7 వేల కోట్లు, సచివాలయాలకు రంగులు వేసినందుకు, తొలగించినందుకు రూ. 3 వేల కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ వద్ద 986 మంది సెక్యూరిటీ ఖర్చు వెయ్యి కోట్లు, రుషికొండలో విలాసవంతమైన భవన నిర్మాణానికి 600 కోట్లు, సర్వే రాళ్లమీద జగన్ ఫొటోల ఖర్చు రూ.700 కోట్లు ఇలా ఒక్కొక్కటి లెక్కలు లేని వేల కోట్ల రూపాయలు జగన్ దేనికి ఖర్చుచేశాడో లెక్కలు తెలవడం లేదన్నారు. జగన్ చేసిన నిర్వాకం వల్లనే రాష్ట్రంలో అభివృద్ధికి నిధులు తెచ్చేందుకు చంద్రబాబు కష్టపడాల్సి వస్తుందని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు.

అందినకాడికి దండుకున్నారు: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): రోజువారీ, నెలవారీ వసూళ్లతో జగన్ పాలన కొనసాగిందని స్థానిక శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం విలేకరుల సమావేశంలో విమర్శించారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు వారి వారి పరిధిలో అందినకాడికి దండుకున్నారని పేర్కొన్నారు. 5 ఏళ్లలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజల ఆస్తులు లూటీ చేశారని చెప్పారు. అంతులేని అవినీతి, అరాచకపాలనతో నవ్యాంధ్రప్రదేశ్‌ను నామరూపాలు లేకుండా చేసిన జగన్, వైసీపీ నేతలు నేడు కూటమి ప్రభుత్వంపై, చంద్రబాబు పనితీరుపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారడానికి జగన్ ప్రభుత్వ అవినీతే కారణమని చెప్పారు. జగన్ తన విలాసాల కోసం రూ. 20 వేల కోట్ల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని, జగన్ చేసిన అప్పులకు ఏటా అసలు, వడ్డీలను కూటమి ప్రభుత్వం చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఓ వైపు అప్పుల భారం, మరోవైపు క్షీణించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూటమి ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా హామీల అమలు, రాష్ట్రాభివృద్ధి కోసం ఒక ప్రణాళికతో చంద్రబాబు పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమిస్తున్నారని అన్నారు.

ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పులివెందుల ఓటర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందున మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీమానా చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సత్రశాలలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీకి వెళ్లని జగన్‌కు ఎమ్మెల్యే పదవి మాత్రం ఎందుకని విమర్శించారు. జగన్ పరిపాలన అంతా అరాచకమేననీ, ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని ఆరోపించారు. సీఎం చంద్రబాబును ఆడిపోసుకోవడం తప్ప జగన్‌రెడ్డి చేసింది శూన్యమన్నారు. వైసీపీ హయాంలో ఎడాపెడా చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే సరిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం తీసుకునే చర్యల్లో ఏమైనా లోపాలుంటే ఎత్తి చూపొచ్చనీ, తరచూ రోడ్డెక్కి నిరసనలు చేపట్టడం సరికాదన్నారు. నిరసనలకు ఇకపై దీటుగా స్పందిస్తామని హెచ్చరించారు. మాచర్ల పౌరులంతా స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నారనిపేర్కొన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ ప్రభురాజ్, లింగయ్య, మాజీ డీసీ చైర్మన్ నల్లబిరుదు నరసింహారావు,బీసీ నేత నీలం మల్లయ్య, గోగుల వెంకట్రామిరెడ్డి, శీలం నేని శివ, సన్నెగంటి సిద్ధయ్య, వెంకటరాజ తదితరులు పాల్గొన్నారు.

కళా, సాంస్కృతిక సభలను విజయవంతం చేయండి

గుంటూరు(తూర్పు), జనవరి 29(ఆంధ్రజ్యోతి): అఖిల భారత ప్రజా సాహిత్య కళా సాంస్కృతిక వేదిక (ఏఐపీఎల్‌సీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి మూడు రోజుల పాటు స్థానిక ఎన్జీవో, రెవెన్యూ కల్యాణ మండపాల్లో జరిగే సభలను విజయవంతం చేయాలని జనసాహితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ తెలిపారు. సభల్లో భాగంగా భగత్‌సింగ్‌పై నృత్యరూపకం, కేనోన మానుష్ నాటిక, 'అమ్మ' నాటకం, బుడతల బుర్రకథ వంటి అంశాలను ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. అంతేగాక పలు రాష్ట్రాలను చెందిన మేధావులు, సాహితీ వేత్తలు పాల్గొని సందేశాలు ఇస్తారని అన్నారు. సభలలో ప్రజలు, సాహిత్య కళాభిమానులు, ప్రగతిశీల శక్తులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో సవరణలకు అవకాశం

గుంటూరు (విద్య) జనవరి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధ్యాయులు టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో నమోదు చేసిన వివరాల్లో ఏవైనా లోపాలు ఉంటే సవరణలకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత లాగిన్ నుంచి వివరాలను ఈ నెల 30లోగా నమోదు చేసి తప్పులు సవరించుకోవాలని సూచించారు.

జీవవైవిధ్య శాస్త్రంపై పరిశోధనలు జరగాలి

పెదకాకాని, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): నేటి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జీవమనుగడ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో జీవవైవిధ్యంపై విస్తృత పరిశోధనలు చేసి మానవాళి సంరక్షణకు పాటుపడాలని రెక్టార్ ఆచార్య కె. రత్నషీలామణి అన్నారు. విశ్వవిద్యాలయంలోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగాల ఆధ్వర్యంలో రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ టాక్సికాలజీ, ఇమ్యునాలజీ అండ్ బయోడైవర్సిటీ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిస్థితులు రోజుకు విషతుల్యంగా మారుతున్నాయని అన్నారు. వాతావరణంతో పాటు నీటి కాలుష్యం కూడా జరుగుతుండటంతో భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందన్నారు. ఇటువంటి వాటిపై విస్తృత పరిశోధనలు చేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు.

అసత్య ప్రచారాలపై కేసులు నమోదు చేయండి


పట్టణ సీఐకి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు

వినుకొండటౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): సామాజిక గౌరవ స్థానాల్లో ఉన్న నేతలపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆయుబ్‌ఖాన్, షమీమ్‌ఖాన్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ శోభన్‌బాబుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌ల ఫొటోలు మార్ఫింగ్ చేసి అసత్య ప్రచారం, అసభ్య వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్న షేక్ గౌస్ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఐని కలిసిన వారిలో పీవీ సురేష్, పత్తి పూర్ణ, గంధం సుబ్బారావు, రియల్ ఎస్టేట్ జాని, అజీజ్, పఠాన్ దస్తగిరి, తూమాటి కాశీ విశ్వేశ్వరావు, పల్లమీసాల దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

హైవేపై పెగ్ మార్కింగ్ పూర్తి


పెగ్ మార్కింగ్ చేస్తున్న హైవే అధికారులు

నరసరావుపేట టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మండలంలో 167ఏ నకరికల్లు అడ్డరోడ్డు-చీరాల ఓడరేవు హైవే పెగ్ మార్కింగ్ పనులు బుధవారం నిర్వహించారు. గుంటగార్లపాడు, జొన్నగడ్డ, ఇస్సపాలెం, కేసానుపల్లి గ్రామాలలో డ్రోన్ల సహాయంతో పెగ్ మార్కింగ్ శరవేగంతో నిర్వహించారు. నరసరావుపేట మండలంలో పెగ్ మార్కింగ్ పూర్తి చేశామని 167ఏ హైవే డీఈ శ్రీనివాసరావు తెలిపారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో హైవే ఏఈ ప్రకాష్, రెవెన్యూ అధికారులు, పోలీసులు, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం బుధవారం నాటికి 553.30 అడుగులు ఉంది. ఇది 217.10 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9567 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6791, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 27,507 క్యూసెక్కులు, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 2200, ఎల్‌ఎల్‌సీ ద్వారా 280 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 46,345 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.00
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	123,132,142
చికెన్ విత్ స్కిన్	230.00
చికెన్ స్కిన్ లెస్	240.00

1,01,695 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,05,694 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1,01,695 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 74,693 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	7000	14500	334	9000	13000
నెంబరు. 5	8500	12500	నెంబరు.5	10000	10000
273	9000	13800	273	--	--
341	8000	15200	341	7500	11700
4884	9500	13000	4884	--	--
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7000	15000	తేజ	7500	13500
బ్యాడిగి	7000	14000	బ్యాడిగి	8000	12000
దేవనూరు డీలక్స్	8000	14000	దేవనూరు డీలక్స్	10500	12000
తెల్లకాయలు	4000	10500	తెల్లకాయలు	4000	9000

తెలుగు సినీ సాహిత్య సిరి వేటూరి

● సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ

బాపట్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : తెలుగు సినిమా పాటకు కావ్య గౌరవాన్ని ప్రసాదించిన కవి, తెలుగు సినిమా పాటకు కేంద్ర స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన సినీ సాహిత్య సిరి వేటూరి సుందర రామమూర్తి అని సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. బుధవారం వేటూరి సుందరరామూర్తి 89వ జయంతి కార్యక్రమంలో సాహితి భారతి కోశాధికారి ఆదంషఫి, ప్రజాకవి డాక్టర్ శ్రీనివాస్, సాహితి భారతి సభ్యుడు డి.శామ్యూల్ సంయుక్తంగా మాట్లాడుతూ తెలుగు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. రచయితలు మద్రి మాల్యాద్రిరావు, కామరాజు కాళీదాసు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ఎం.జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు తదితరులు వేటూరి సుందరరామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం అప్‌డేట్ చేయాలి : డీఈవో

బాపట్ల జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఉపాధ్యాయులంతా టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం అప్‌డేట్ చేసుకోవటానికి మరొక అవకాశం ఇవ్వటం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం తెలిపారు. ఎవరైనా తప్పులు సబ్‌మిట్ చేసినట్లైతే మరలా ఇప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ఆయన కోరారు.

సర్టిఫికెట్‌లు ప్రదానం

బాపట్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పనులు గుర్తించే విషయమై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణకు 17 జిల్లాల నుంచి సిబ్బంది హాజరయ్యారు. శిక్షణ అనంతరం బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బందికి ప్రిన్సిపాల్ డి.వెంకట్రావు సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కె.స్వరూపరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు పూరిళ్ళు దగ్ధం

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఖాజీపాలెంలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు పూరిళ్ళు సామాన్లతో సహా పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితుడు చెరుకూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ బుధవారం బాధితుడు వెంకటేశ్వరరావును పరామర్శించారు. బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు హుస్సేన్‌బేగ్, మెండు నాగకిషోర్, ఇమడాబత్తుని సుధాకర్, చెరుకూరి నరసింహారావు, మెండు కార్తీక్, అన్నారి, ఏసోబు, జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు

కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలి

రేపల్లె, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మికులు, షాపుల్లో, పెట్రోలు బంకుల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పని చేసే కార్మికులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని రేపల్లె కార్మిక శాఖ అధికారి జీ.ప్రభాకరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ రేపల్లె కార్మిక శాఖ ఆధ్వర్యంలోని ఏడు మండలాల్లో వివిధ రకాల కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 17 సంవత్సరాలు నిండని బాల కార్మికులు ఎవరైనా పని చేసిన యెడల లక్ష రూపాయల వరకు జరిమానా, సంవత్సరం జైలు శిక్ష విధించబడునని తెలిపారు.

రెండు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

కుంచాలవారిపాలెం (చెరుకుపల్లి), జనవరి 29(ఆంధ్రజ్యోతి) : కుంచాలవారిపాలెం, రాంబొట్లవారిపాలెం గ్రామాల్లో వ్యవసాయ, అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎంఏవో మహేష్‌బాబు మాట్లాడుతూ కుంచాలవారిపాలెం, రాంబొట్లవారిపాలెం గ్రామాల్లో 92 శాతం పంట నమోదు కార్యక్రమం జరిగిందని, ఇంకా 8 శాతం రైతులు వీఏవోలను సంప్రదించి ఈ-పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట పొలాల పరిశీలనలో భాగంగా మినుము పంట క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతులు, వీఏవోలు మాధవి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

సీపీఎం గోడప్రతుల ఆవిష్కరణ

భట్టిప్రోలు (కొల్లూరు), జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం 27వ రాష్ట్ర మహాసభల గోడప్రతులను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. స్థానిక రథం సెంటర్ వద్ద బుధవారం ప్రతులను ఆవిష్కరించిన అనంతరం మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై నిత్యం సీపీఎం పోరాటాలు చేస్తుందన్నారు. మండల, పట్టణ, జిల్లా మహాసభలు పూర్తి చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపై చర్చించడం కోసం ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, జి.నాగరాజు, పి.మనోజ్, వి.నాగమల్లేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, జి.దానియేలు పాల్గొన్నారు.

వరహాపురం గ్రామంలో భూముల రీసర్వే

వేమూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వరహాపురం రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల భూముల రీసర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తహసీల్దార్ సుశీల పర్యవేక్షణలో మండల సర్వేయర్ నాగేశ్వరరావు స్పెషల్ టీం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 510 ఎకరాల ఆయకట్టు ఉండగా అందులో 20 ఎకరాలు భూమి కుటుంబ వివాదంలో కోర్టు కేసులో ఉండటం వల్ల తాత్కాలికంగా ఆ భూమి సర్వే నిలిపి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 490 ఎకరాల సర్వే జరుపుతున్నామన్నారు. రైతులు పూర్తిగా సహకరించాలని కోరారు.

జగన్ ఆర్థిక విధ్వంసం రూ.10 లక్షల కోట్ల అప్పు

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం రూ.10 లక్షల కోట్లు అప్పు అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఆయన బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందన్నారు. అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడిందన్నారు.

ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాలి ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారన్నారు. 5 ఏళ్ళల్లో అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గుండెకాయలాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారు. టిడిఆర్‌బాండ్‌లు, స్మార్ట్ మీటర్ల కొనుగోలు, రేషన్‌బియ్యంలో చేతివాటం చూపారన్నారు. లిక్కర్ కమిషన్ రూ.1,05,000 కోట్లు, అసైన్డ్‌భూముల కుంభకోణం రూ.1,00,000 కోట్లు, ఇండోసోల్ కుంభకోణం రూ.75 వేల కోట్లు, జి.ఐ.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణం రూ.50 వేల కోట్లు, టీడీఆర్ బాండ్ల కుంభకోణం రూ.50 వేల కోట్లు, విశాఖ భూముల కుంభకోణం రూ.40 వేల కోట్లు, ఇసుక దోపిడి రూ.60 వేల కోట్లు, ఎర్రచందనం కుంభకోణం రూ.25 వేల కోట్లు, గ్రావెల్ దోపిడి రూ.22 వేల కోట్లు, గంజాయి, డ్రగ్స్ వాటా రూ.37 వేల కోట్లు, ప్రభుత్వ కొనుగోళ్ళల్లో కమిషన్‌లు రూ.16 వేల కోట్లు, కూకటిపల్లిలో 11 ఎకరాలు, లేపాక్షిభూములు రూ.15వేల కోట్లు, స్మార్ట్‌మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్‌ల కొనుగోలు తదితరాలలో రూ.15 వేల కోట్లు, కోవిడ్ మందులు, కిట్‌ల కొనుగోలులో రూ.14 వేల కోట్లు, భారతి సిమెంట్ దోపిడి రూ.12వేల కోట్లు, రేషన్‌బియ్యం కుంభకోణం 7వేల కోట్లు, ఇళ్ళస్థలాల కొనుగోలు కుంభకోణం రూ.7వేల కోట్లు, బైజూస్, విద్యాకానుక, నాడు-నేడు రూ.4,500 కోట్లు, ఫోర్టల్‌లలో అవినీతి రూ.4వేల కోట్లు, సాగునీటి ప్రాజెక్టులో కమిషన్‌లు రూ.2,500 కోట్లు, సాక్షికి ప్రకటనల రూపంలో దోపిడి రూ.1600 కోట్లు, అమూల్ కమిషన్ రూ.1000 కోట్లు, జె.ట్యాక్ రూ.40వేల కోట్లు, సీబీఐ ఛార్జ్‌షీట్‌లో నిర్ధారించినవి రూ.43 వేల కోట్లు, సీబీఐ నిర్ధారించాల్సిన ఆస్తుల విలువ రూ.60వేల కోట్లు మొత్తం రూ.8,23,600 కోట్లు అని తెలిపారు. ఈ కారణాలన్నిటి వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందన్నారు. ఇది నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుది బండగా తయారైందని ప్రజల పాలిట శాపంగా మారిందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల మిళితంపై కసరత్తు చేయాలి

● కలెక్టర్ జె.వెంకటమురళి

● విద్యాబోధనపై ఉపాధ్యాయులు ఆసక్తి చూపటంలేదు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల మిళితంపై విద్యాశాఖాధికారులు ప్రత్యేక కసరత్తు చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. విద్యాశాఖాధికారులతో బుధవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు విద్యాబోధనపై ఆసక్తి చూపటంలేదన్నారు. దీంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య క్రమేపి తగ్గుముఖం పడుతుందనే సమాచారం అందిందన్నారు. ఈ అంశాన్ని అధికారులు పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయులను చైతన్యపర్చాలన్నారు. విద్యార్థులలో సామాజిక అంతరాలు తొలిగించటం, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పాఠశాల ఉండేలా మిళితం చేసే ప్రక్రియకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. విద్యార్థులలో డ్రాపవుట్స్ పూర్తిగా అరికట్టటానికి ఈ నూతన విధానం ఎంతో ఉపయుక్తమన్నారు. 10వ తరగతి పూర్తియిన విద్యార్థుల డ్రాపవుట్స్‌ను గుర్తించి కళాశాలలో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్యపర్చాలన్నారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం, ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని ఎంఈవోలు పాల్గొన్నారు.

చేనేత కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలి : కలెక్టర్

చేనేత కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. చేనేత కుటుంబాల జీవన పరిస్థితులపై సంబంధితాధికారులతో బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చేనేతలకు విరివిగా రుణాలివ్వాలని చెప్పారు. చేనేత వృత్తిలో ఉన్న వారంతా కూలీ చాలక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారందరికి ముందుగా గుర్తింపుకార్డులు జారీచేయాలన్నారు. జాయింట్ లైబిలిటి గ్రూప్‌లు ఏర్పాటు చేసి నేత కార్మికులను సభ్యులుగా చేర్చాలన్నారు. వారందరికి రుణసదుపాయం కల్పించేలా చేనేత,జౌళీ, బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత పార్క్ అభివృద్ధిపై సమగ్రనివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. చేనేత ముద్ర పథకం కింద 1044 మందికి రుణాలివ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు 870 దరఖాస్తులు నేతన్నలు నుంచి వచ్చాయన్నారు. వాటిని తక్షణమే పరిశీలించి అర్హులైన వారందరికి రుణసదుపాయం కల్పించాలన్నారు. సమావేశంలో జౌళీశాఖ సహాయసంచాలకులు నాగమల్లేశ్వరరావు, ఎల్‌డీఎం శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : డీఎస్పీ



హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్పీ రామాంజనేయులు, పోలీసు సిబ్బంది

బాపట్ల,జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు అన్నారు. ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు బాపట్ల డీఎస్పీ స్థానిక పట్టణ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పట్టణంలో హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్‌ధారణ తప్పనిసరి చేస్తున్నామన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలపై ప్రయాణం చేస్తే చలానాలు విధించటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● వాహనదారులు తమ వాహనాన్ని నడిపేటప్పుడు రహదారి భద్రత నియమ, నిబంధనలు పాటించటం ద్వారా ప్రమాదాల నుంచి బయట పడవచ్చునని బాపట్ల మోటారు వాహన తనిఖీ అధికారి ప్రసన్నకుమారి అన్నారు. బాపట్ల డ్రైవింగ్ టెస్ట్ గ్రౌండ్ వద్ద జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్‌బాబు, రవాణా శాఖా వైద్యులు నరేంద్ర పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనదారులతోపాటు వెనుక కూర్చొన్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని చందోలు ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ వాహనదారులకు సూచించారు. మండలంలోని రెడ్డిపాలెం సెంటర్‌లో బుధవారం వాహనదారులతో ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ లేనిచో రూ.వెయ్యి జరిమాన విధిస్తామన్నారు.

రైస్ మిల్లులలో విస్తృత తనిఖీలు



బాపట్ల రైస్ మిల్లులో తనిఖీలు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

బాపట్ల, వేమూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి ఈబీ విలియమ్స్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని 5 చోట్ల రైస్ మిల్లులలో తనిఖీలు నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఐదు బృందాలుగా ఏర్పడి బాపట్ల, కర్లపాలెం, చెరుకుపల్లి, రేపల్లె, వేమూరు ప్రాంతాలలోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. సీఎంఆర్ కింద ఎంత ధాన్యం సేకరించారు. నిల్వలు ఎంత ఉన్నాయి అనేది క్షుణ్ణంగా పరిశీలన చేశారు. రేపల్లెలో సేకరించిన ధాన్యంలో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి విచారణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉండాల్సిన స్టాక్ కంటే కొంత ఎక్కువ ఉండటం ఏమిటనే దానిపై ఆరా తీస్తున్నారు. వేమూరులోని శ్రీసాయిబాలాజీ రైస్ ట్రేడర్స్‌ను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రేడర్స్ ప్రొప్రయిటర్ మొవ్వా వేణుగోపాల్ పకడ్బందీగా రికార్డులను అధికారుల ముందు ఉంచడంతో సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గీతారాణి, ఓంకార్, ఫణికుమార్, సురేష్, అబ్రహం, రమేష్‌రెడ్డి, తహసీల్దార్‌లు షేక్.సలీమా (బాపట్ల), సుశీల (వేమూరు), డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఆర్ఐ సాయి, వీఆర్వోలు జితేంద్ర, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

చెత్త నిల్వ ఉంచే ఇనుప కంచె మెష్‌లు ఏర్పాటు



ఇనుప కంచెమెష్‌లను పరిశీలిస్తున్న కమిషనర్ జి.రఘునాథరెడ్డి

బాపట్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాలు మేరకు బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని ప్రధాన రోడ్ల మార్జిన్‌లలో చెత్త నిల్వ ఉంచే ఇనుప కంచె మెష్‌లను అమర్చటం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ రోడ్లపై చెత్త నిల్వలు ఉండటం వల్ల ఆవులు దానిలో ఉండే ప్లాస్టిక్ తినటం, పాదచారులకు, వాహనదారులకు దుర్గంధం వెదజల్లి ఇబ్బందికరంగా మారటం జరిగిందన్నారు. సేకరించిన చెత్తను ఏర్పాటు చేసిన మెష్‌లలో ఉండే డబ్బాలలో ఉంచటం ద్వారా రోడ్లపై లేకుండా నిర్మూలించవచ్చని తెలిపారు.

ఆదిలక్ష్మికి ఉత్తమ సర్పంచ్ అవార్డు అభినందనీయం

పిట్టలవానిపాలెం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మంతెనవారిపాలెం గ్రామపంచాయతీలో బుధవారం రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత లక్కంరాజు ఆదిలక్ష్మి, వెంకటపతిరాజు దంపతులను సచివాలయ ఉద్యోగులు, మంతెనవారిపాలెం గ్రామపెద్దలు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సహకారంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. అవార్డు గ్రహీతలైన ఆదిలక్ష్మి, వెంకటపతిరాజులను సచివాలయ కార్యదర్శి కె.వసుంధర లక్ష్మీ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు, వీఆర్వో నాగజ్యోతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శైలజ, సుబ్బరాజు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు.

విద్యా వ్యవస్థలో రాజకీయ జోక్యం తగదు

● ఆపస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసకుమార్

వేమూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : విద్యా వ్యవస్థలో ఏ మాత్రం రాజకీయ జోక్యం లేకుండా వ్యవస్థను ముందుకు నడపాలని అందుకు మంత్రి నారా లోకేశ్ దృష్టి సారించాలని ఆపస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసకుమార్ కోరారు. ఆయన వేమూరులో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ అవగాహన రాహిత్యంతో చేసిన పనిని సమర్థిస్తూ గుంటూరు డీఈవో తెనాలి ఐతానగర్ ఎన్‌ఎస్‌ఎస్‌ఎం పాఠశాలలో అనారోగ్యంతో ముందస్తు అనుమతి తీసుకుని సెలవు పెట్టిన ఏడుగురు ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యకు ఉపక్రమిస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయడం శాఖపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెనాలిలో ఏడుగురు ఉపాధ్యాయులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాల్సిందిగా గుంటూరు డీఈవోను కోరారు. ఈ విషయంలో తగిన రీతిలో స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టే అవకాశం ఉందని హెచ్చరించారు.

విద్యార్థులు పదిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలి

రేపల్లె, జనవరి 29(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షల్లో బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని యూటీఎఫ్ సీనియర్ నాయకుడు కె.సాయిప్రసాద్ అన్నారు. పుట్టగుంట ఆదినారాయణ కుటుంబసభ్యుల సహకారంతో ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో 70మంది విద్యార్థులకు పదవ తరగతి యూటీఎఫ్ స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రసాద్, పి.పద్మావతి, నాగరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్, ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ నాయకులు సూర్యప్రకాష్, లక్ష్మణ్‌రావు, కె.విజయకుమార్, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓంకారంతో మనసుకి ప్రశాంతత

● సుమిత్రనంద్ సరస్వతి మాతాజీ



ప్రసంగిస్తున్న సుమిత్రనంద్ సరస్వతి మాతాజీ

రేపల్లె, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : విశ్వమంతా ఓంకార నాదంతో నిండి ఉందని, ఓంకారం శక్తిప్రభావం అనిర్వచనీయమని సుమిత్రనంద్ సరస్వతి మాతాజీ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో ప్రణవ ఆశ్రమం కాకినాడ నిర్వాహకులు సరస్వతి మాతాజీ ప్రవచనాలు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓంకార నాదం అనేది వందల సంవత్సరాల క్రితమే రుషులతో పటించబడినదని, ఆరోగ్య రహస్య కారణాల్లో ఓంకారం ఒక్కటని తెలిపారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితాల్లో ప్రతి వ్యక్తి ఆరోగ్యవంతులుగా కావొచ్చని, మానసికంగా ధృడంగా ఉంటారని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారని, మెరుగైన జీవన ప్రమాణం కొనసాగించవచ్చని అన్నారు. వచ్చిన భక్తులతో 30 నిమిషాల పాటు ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో పీవీకే సాంబశివరావు, కోడే గౌరీశంకర్, ఎంబీఎల్ నారాయణమూర్తి, ఎస్ఎఫ్ నాగేశ్వరరావు, మల్లెల రామచంద్రరావు, పి.లీల తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

భట్టిప్రోలు (కొల్లూరు), జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ముస్లిం మైనారిటీ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని భట్టిప్రోలు ముస్లిం మత పెద్దలు రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ఫరూక్ హుబ్లీని కోరారు. భట్టిప్రోలు, అద్దేపల్లిలోని సున్ని మసీదు మత పెద్దలు, కమిటీ సభ్యులు విజయవాడలోని ఎన్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సయ్యద్ ఫరూక్, ఎండీ సలీమ్, ఇస్మాయిల్ బేగ్, సిరాజుద్దీన్, షేక్ మొహిద్దీన్ బాషా, ఇర్ఫాన్, ఇస్మాయిల్, సయ్యద్ నబీ, నజీర్, హబీబుల్లాఖాన్, బషీర్, సోహెల్, సమీర్ పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించి దారి సౌకర్యం కల్పించాలి

భట్టిప్రోలు (కొల్లూరు), జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ఆక్రమణలు తొలగించి దారి సౌకర్యం కల్పించాలని బాధితులు తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావుకు బుధవారం అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. భట్టిప్రోలు బౌద్ధ స్థూపం సమీపంలో గడ్డర్ బ్రిడ్జి రోడ్డుకు పడమర వైపు 25 మంది నివేశన స్థలాలలో గృహాలు నిర్మించుకుని దారి మార్గం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగునీరు పారుదల, వీధి దీపాల ఏర్పాటుతో పాటు దారి హక్కు కోసం గత సంవత్సరం డిసెంబరు 28న నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అర్జీ అందించడం జరిగిందన్నారు. అర్జీపై మండల సర్వేయర్ సర్వే నిర్వహించారు. సర్వేయర్ నివేదిక మేరకు ఆక్రమణలను తొలగించి దారి సౌకర్యం కల్పించాలని కోరారు.

ఘనంగా కాలబైరవ, రుద్రహోమం



ఉజ్జయని మహాంకాళేశ్వర్ అవతారంలో శ్రీఅమృతేశ్వరస్వామి

అమృతలూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : అమృతలూరులోని శ్రీఅమృతేశ్వరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి కాలబైరవ రుద్రహోమం పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీఅమృతేశ్వరస్వామిని ఉజ్జయనీ మహా కాళేశ్వరునిగా అలంకరించి అర్చకుడు నాగలింగం రామకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. మౌని అమావాస్య పురస్కరించుకుని కాలబైరవునికి ప్రత్యేక పూజలు, రుద్రహోమం నిర్వహించారు. గంగ, యమున, నర్మద, కావేరి, కృష్ణ, సరస్వతి, గోదావరి, క్షిప్ర నదుల నుంచి సేకరించిన పుణ్య జలాలతో పాటు, పంచామృతాలతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన ఎంపీ తెన్నేటి



మంత్రి లోకేశ్‌ను కలిసి ల్యాబ్ వివరాలను వివరిస్తున్న బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ప్రతిభను మెరుగు పర్చేందుకు కార్పొరేట్ స్థాయి విద్యా నైపుణ్యం పేద విద్యార్థులకు అందించేందుకు బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు ఎంపీ లాడ్స్ నుంచి 50 లక్షల నిధులను లోకసభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ప్రయోగాత్మకంగా మొదలు పెట్టేందుకు ఎంతో పూర్వ చరిత్ర ఉన్న బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో గత నెల డిసెంబరు 7న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్‌లో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించటం జరిగింది. దీనిపై రాష్ట్ర విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేశ్‌ను ఎంపీ మర్యాదపూర్వకంగా కలిసి ల్యాబ్ వివరాలను వివరించారు. ల్యాబ్ ఏర్పాటు ఆలోచన ఎంతో మంది పేద విద్యార్థులలో నైపుణ్యం పెంచేందుకు దోహదపడుతుందని ఎంపీ కృష్ణప్రసాద్‌ను అభినందించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



సీఎం సహాయ నిధి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

కొల్లూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చిన పులివర్రు గ్రామానికి చెందిన దాసరి దయామణిమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు తెలియజేసి సాయం కోరగా స్పందించిన ఆయన ఆమెకు సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీ చికిత్స కోసం బిల్లును ఎమ్మెల్యే రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయానికి పంపారు. సీఎంఆర్ఎఫ్ కార్యాలయం నుంచి వచ్చిన రూ.70 వేల ఎల్‌వోసీని దయామణిమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే ఆనందబాబుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీబగళాముఖికి దేవినేని ఉమా దంపతుల పూజలు



దేవినేని దంపతులకు శ్రీబగళాముఖి అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి

పిట్టలవానిపాలెం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలో చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి ఆలయానికి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దంపతులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మౌని అమావాస్య సందర్భంగా ఆలయంలో తొలుత అమ్మవారికి గుమ్మడికాయ దీపం వెలిగించి ప్రత్యేక పూజలు, విశేష హోమ కార్యక్రమాలు నిర్వహించారు. దేవినేని మాట్లాడుతూ శ్రీబగళాముఖి అమ్మవారి ప్రాశస్త్యం గురించి తెలిసిన వెంటనే ఆలయానికి రావటం జరిగిందని తెలిపారు. పొన్నూరు నుంచి చందోలు వస్తుండగా మార్గ మధ్యంలో ప్రధాన రహదారి అస్తవ్యస్థంగా ఉండటంతో ఈ విషయమై బాపట్ల, పొన్నూరు ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌లతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. చందోలు-పొన్నూరు రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. శ్రీబగళాముఖి ఆలయం అభివృద్ధికి తనను సంప్రదించవచ్చునని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తికి ఆయన సూచించారు. కాకినాడకు చెందిన వేదపండితుల ఆధ్వర్యంలో దేవినేని ఉమామహేశ్వరరావు దంపతులకు వేదపండితుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీబగళాముఖిని దర్శించుకున్న వైజాగ్ ఎస్పీ దంపతులు



వైజాగ్ ఎస్పీ దంపతులకు అమ్మవారి చరిత్ర పుస్తకాన్ని అందజేస్తున్న నరసింహమూర్తి

పిట్టలవానిపాలెం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి ఆలయానికి బుధవారం వైజాగ్ ఎస్పీ బి.లక్ష్మీనారాయణ దంపతులు విచ్చేసి అమ్మవారికి గుమ్మడికాయ దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి చరిత్ర కలిగిన పుస్తకాన్ని, దుశ్శాలువాలతో సత్కరించి అమ్మవారి జ్ఞాపికను ఎస్పీ దంపతులకు జి.నరసింహమూర్తి అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు

గత ప్రభుత్వంలో జగన్‌రెడ్డి రూ.8 లక్షల కోట్ల లూటీ

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గూడపాటి

రేపల్లె, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వంలో జగన్‌రెడ్డి కుటుంబం రూ.8 లక్షల కోట్లు లూటీ చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు ఆరోపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్‌రెడ్డి చేసిన అప్పులు రూ.10 లక్షల కోట్లుపైనే ఉన్నాయని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించారన్నారు. జగన్ చేసిన అప్పులు వడ్డీలు కట్టటమే కూటమి ప్రభుత్వానికి పెద్ద గుదిబండగా మారిందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో కూడా కూటమి ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతుందన్నారు. ఈ సమావేశంలో కృష్ణా, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, టీడీపీ నాయకులు వడ్డి లక్ష్మీజీ, అనగాని శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.


కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన నూనెగుండం చెరువు

అభివృద్ధి పనులు.. నిరుపయోగం

- అమరావతికి గతంలో హెరిటేజ్, ప్రసాద్ నిధులు
- సుమారు రూ.60 కోట్లతో పనులు పూర్తి
- వైసీపీ హయాంలో పట్టించుకోని వైనం
- వారసత్వ కేంద్రంలో పర్యాటక పడక

గత ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వారసత్వ కేంద్రంగా ఎంపికైన అమరావతిని హెరిటేజ్, ప్రసాద్ పథకాల నిధులతో అభివృద్ధి పనులు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ తన హయాంలో పట్టించుకోలేదు. దీంతో, పర్యాటకంగా మరింతగా అభివృద్ధి చెందాల్సిన అమరావతి కళావిహీనమైంది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించి అమరావతికి పూర్వపు వెలుగులు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

అమరావతి, జనవరి 29(ఆంధ్రజ్యోతి): గత ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న పల్నాడు జిల్లా అమరావతిని వారసత్వ కేంద్రంగా గుర్తించింది. దాని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం హెరిటేజ్, ప్రసాద్ పథకాల ద్వారా సుమారు రూ.60 కోట్లు మంజూరు చేసింది. ఈ అభివృద్ధి పనులకు అప్పటి ఉపరాష్ట్రపతి వెంక య్య నాయుడు చేతులమీదుగా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది. కేంద్ర ప్రభుత్వం హెరిటేజ్ పథకానికి రూ.20 కోట్లు, ప్రసాద్ పథకానికి రూ.22 కోట్లు, బుద్ధిస్ట్ సర్క్యూట్ పథకం నుంచి రూ.15 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో అమరావతిలో వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేసి ఐదేళ్లు దాటింది. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి రావడం, ఇక్కడ జరిగిన అభివృద్ధి పనులను గాలికి వదిలేసి నిరుపయోగంగా మార్చింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమరావతిని పర్యాటకం ప్రాంతంగా మార్చ డంతో దేశ,విదేశీలయులను ఆకర్షించింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకంతో పర్యాటకం పడకేసింది.

హెరిటేజ్, ప్రసాద్ పథకాల ద్వారా జరిగిన అభివృద్ధి పనులు ప్రస్తుతం వాటి దుస్థితి ఈ విధంగా ఉంది. హెరిటేజ్ నిధులు రూ.20 కోట్లతో అమరావతిలోని ప్రధాన వీధులలో పాత్‌వే, పాత్‌వేకు ఐరన్ రైలింగ్, ప్రధాన వీధిలో ఓ వైపు మురుగుకాలువ అభివృద్ధి, సీసీ రహదారులు నిర్మించారు. ఇందులో, ధరణికోటలోని నూనెగుండం చెరువు అభివృద్ధి పేరుతో చెరువు చుట్టూ పాత్‌వే, బోటు షికారుకు జెట్టి, టాయిలెట్స్ దుకాణ సముదాయం, పార్కింగ్, చెరువు చుట్టూ పెన్సింగ్ పనులు రూ. 6.5 కోట్లతో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది. అక్కడ ముళ్లకంపలు, సమీప గృహాల వారు వారి పశువుల పెంట దిబ్బలు వేసి ఆక్రమించుకున్నారు. దుకాణాలు, మందుబాబులకు ఆవాసంగా మారింది.

ప్రసాద్ పథకం ద్వారా మంజూరైన నిధులతో అమరేశ్వరాలయంలో గ్రానైట్ ఫ్లోరింగ్, అమరేశ్వర, ధ్యానబుద్ధ పుష్కరఘాట్‌లకు గ్రానైట్, బలుసులమ్మ ఆలయం వద్ద అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, అమరావతికి వచ్చే నాలుగు ప్రధాన రహదారులలో స్వాగత ద్వారాల పనులు పూర్తి చేశారు. అమరేశ్వరస్నాన ఘాట్‌లో సుమారు 7.కోట్లతో లేజర్ షో ఏర్పాటు చేయగా కృష్ణానదిలో వచ్చిన వరదలకు లేజర్‌షో పరికరాలు నీటిలో కొట్టుకుపోయాయి. వాటిలో కొన్ని పరికరాలు తీసుకువచ్చి ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు సమీపంలో నిర్మించిన బుద్ద వనంలో వాటర్‌ఫౌంటెన్, లేజర్‌షో ఏర్పాటు చేశారు.

ధ్యాన బుద్ధ ప్రాజెక్టులో గ్లోబు లేజర్‌షో ఏర్పాటు చేసిన కొన్ని నెలలకే అది కూడా మూలన పడింది. వీటతో పాటు అమరావతి ప్రధాన వీధులలో పాత్‌వే వెంబడి ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు ఒక్కరోజూ వెలిగిన పాపాన పోలేదు. అవికూడా శిథిలావస్థకు చేరాయి.

బస్టాండ్ ఎదురుగా ఉన్న కాలచక్రమ్యూజియంను భవానీ ఐలాండ్ టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.7 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వైసీపీ అధికారంలోకి రాగానే నిలిచిపోయాయి. అందులోని హరిత హోటల్‌లో మద్యం దుకాణం ఏర్పాటు చేసి మ్యూజియం పరిసరాలను అపరిశుభ్రంగా చేశారు.

టీడీపీ పాలనలో ప్రరంభించిన బుద్ధిస్ట్ సర్క్యూట్ పథకం నిధులతో ధ్యానబుద్ధ ప్రాజెక్టు ఎదురుగా బుద్ధవనం పేరుతో ధ్యానమందిరం, ఆడిటోరియం, టూరిస్టు ఎమ్యూనిటీ భవనం, ఫుడ్‌కోర్టు, ఓపెన్ ఆడిటోరియం, ల్యాండ్ స్కేపింగ్, పార్కింగ్, పాత్‌వే పనులు వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తయ్యాయి. అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అయితే, ఈ కట్టడాలు కూడా నిరుపయోగంగానే మిగిలాయి.

ఈ విషయమై టీడీపీ కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే, వారసత్వ అమరావతి నిలుస్తుంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పర్యాటక శాఖ ఎండీ కే ఆమ్రపాలి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తీసుకువెళ్లాలని అమరావతికి పర్యా టకంగా పూర్వవైభవం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.


ధ్యానబుద్ధ ప్రాజెక్టులో నిరుపయోగంగా గ్లోబ్ లేజర్‌షో


రూ.7 కోట్లతో చేపట్టిన పనులు మధ్యలో నిలిపివేసిన కాలచక్ర మ్యూజియం


కాలచక్ర మ్యూజియంలోని బుద్ధవనం దుస్థితి


నూనెగుండం చెరువు ప్రాంగణంలో నిర్మించిన దుకాణ సముదాయం దుస్థితి


నిరుపయోగంగా ఉన్న బుద్ధవనం భవనాలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక 27న

(5వ పేజీ తరువాయి)

ఎలక్షన్ కోడ్ అమలులో ఉం టుంది. కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. ఏలూరు జిల్లాకు సంబంధించి నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు.

ఈసీ నిబంధనలు ఇలా..

ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు జిల్లాల్లో అధికారిక పర్యటనలు చేసుకోవచ్చు. అయితే విద్యా సంస్థలకు సంబంధించి ఎలాంటి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పునాదిరాళ్లు వేయరాదు. ఎన్నికల కార్యక్రమాలను అధికారిక పర్యటనలో కలుపుకోరాదు. పట్టభద్రులను ఆకర్షించే ఎలాంటి కొత్త కార్యక్రమం, విధానం ప్రకటించరాదు. ఏ హోదాలో ఉన్న ప్రభుత్వ అధికారి/ఉద్యోగి అయినా మంత్రుల సమావేశాలకు పిలవకూడదు. ఎవరైనా అధికారి మంత్రులను కలిస్తే కోడ్ ఉల్లంఘన కింద చర్యలు తీసుకుంటారు. పైలట్ కార్లను వినియోగించరాదు. మంత్రుల పర్యటనలు, బహిరంగ ప్రదేశాల్లో సభలు, సమావేశాలను ప్రత్యేకంగా వీడియోగ్రఫీ చేయాల్సిందిగా ఈసీ ఆదేశించింది. ఇలా చిత్రీకరించిన వీడియోలను ప్రతీ రోజు ఎన్నికల పరిశీలకుడు పరిశీలిస్తారు. బహిరంగ ప్రదేశాలు, హెలిప్యాడ్‌ల కేటాయిం పుల్లో పక్షపాతం ఉండరాదు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులకు సంబంధించి కొత్తగా మంజూరు చేయరాదు. రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బదిలీలను ఎన్నికలు ముగిసేవరకు పూర్తిగా నిషేధించాలి. ఒకవేళ గతంలో బదిలీ చేసి ఉన్నా ఎన్నికల సంఘం అనుమతి తీసుకున్న తర్వాతనే తదుపరి చర్య లు చేపట్టాలి. నల్లధనం ప్రవాహం జరగకుండా అరికట్టాలి. ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేం దుకు ఎంసీఎంసీని నియమించాలి. ఎన్నికల ప్రచార సామగ్రి, ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. గంపగుత్తగా ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు పంపేందుకు కూడా ముందస్తు అనుమతి తీసుకోవాలి.

చేయదగినవి

● రాజకీయ పార్టీలు, అభ్యర్థులు గతంలో చేసిన వాగ్దానాలు, విధానాల, హామీలపై మాత్ర మే విమర్శలు చేయవచ్చు. ● సమావేశాలకు పోలీసుల నుంచి ముందస్తుగా అనుమతి తీసు కోవాలి. ● లౌడ్ స్పీకర్ల వినియో గానికి కూడా అనుమతి తీసుకోవాలి. ● సభలు, సమావేశా లకు ఎవరైనా ఆటంకాలు కలిగిస్తుంటే పోలీసుల సహకారం తీసుకోవాలి. ● ట్రాఫిక్ నిబంధన లను తూచ తప్పకుండా పాటించాలి. ● ఎన్ని కల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ గుర్తింపు కార్డులు ధరించాలి.● ఎలాంటి ఫిర్యాదులన్నా ఎన్నికల అధికారి/ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావొచ్చు. ● పోలింగ్‌కు తేదీకి 48 గంటల ముందు ఇతరులు వారి స్వస్థ లాలకు వెళ్లిపోవాలి.● అభ్యర్థులు ఒక రోజులో 10వేల నగదు కంటే ఎక్కువ చెల్లింపు చేయరాదు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంతో ఒప్పందం


ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంను సందర్శించిన యూనిర్సిటీ ఆఫ్ ప్లోరిడా ప్రతినిధులు

లాంఫాం(తాడికొండ), జనవరి 29(ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా ఒప్పందాలు చేసుకుంది. బుధవారం లాంఫాంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలోని వ్యవసాయ స్థితిగతులు, పంటలు, పంటల్లో సమస్యలు దాదాపుగా ఫ్లోరిడాలో కూడా సమానంగా ఉన్నాయనే కారణంతో ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ఒప్పందాలు చేసుకుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ల విషయంలో పరిశోధనలు చేయాలని, విద్యార్థుల మార్పిడి ప్రక్రియ కొనసాగించేలా ఒప్పందాలు చేసుకున్నారు. అనంతరం విశ్వవిద్యాలయంలోని డ్రోన్ సెంటర్, ఇతర విభాగాలను సందర్శించారు. విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన వారిలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ నాచురల్ రిసోర్సెస్ జె.స్కాట్ ఏంగిల్, అసోసియేట్ వీపీ, డైరెక్టర్ ఆఫ్ గ్లోబల్ ఫుడ్ సిస్టమ్స్ ఎడ్‌బోలా టీ.ఎడ్‌సోగన్, అగ్రిబయాలాజికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌గోపాల్ కాకాని, అగ్రి బయాలాజికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ జస్మీత్ జడ్జ్, గ్లోబల్ ఫుడ్ సిస్టమ్స్ ఇన్‌స్టిట్యూట్, సాయల్ వాటర్, ఇకోసిస్టమ్స్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ ఆండ్రూ ఓగ్రామ్‌లు ఉన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.రామచంద్రరావు, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ ఏ.మణి, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పీవీ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తులకు పదోన్నతులు

గుంటూరు(లీగల్), జనవరి 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 15 కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిలుగా పనిచేస్తున్న న్యాయమూర్తులకు జిల్లా జడ్జిలుగా పదోన్నతి కల్పించి వారిని మరో కోర్టుకు బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి గుంటూరులోని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా పనిచేస్తున్న టీ లీలావతిని పదోన్నతిపై కర్నూలు ఫ్యామిలీ కోర్టులో అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న ఏ పూర్ణిమను పదోన్నతి పై మచిలీపట్నంలోని ఆరవాదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. ప్రస్తుతం ఒంగోలులోని న్యాయసేవాధికార సంస్థలు కార్యదర్శిగా పనిచేస్తున్న కె శ్యాంబాబును పదోన్నతిపై బాపట్లలో ఖాళీగా ఉన్న 6వ అదనపు జిల్లా కోర్టుకు అదనపు జిల్లా జడ్జిగా నియమించారు.

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

వాహన చోదకుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

శిరస్త్రాణం, సీట్‌బెల్టు ధరించేలా చర్యలు తీసుకోవాలి

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు(తూర్పు), జనవరి 29 (ఆంధ్ర జ్యోతి): రహదారి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్య తగా భావించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూ నికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో సదస్సు, గుంటూ రు నగరంలో ర్యాలీ జరిగింది. సదస్సులో పెమ్మ సాని ప్రసంగిస్తూ రహదారి నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. రోడ్డుపై రెడ్‌సిగ్నల్ కుటుం బానికి ఆనందమిచ్చే గ్రీన్‌సిగ్నల్ అని అన్నారు. శిరస్త్రాణం ధరించడం ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే కిరీటమని, డ్రైవింగ్ చక్రం జీవితాన్ని కాపాడే సుదర్శన చక్రమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట ప్రణాళికలు రూపొందిం చాలని అధికారులకు సూచించారు. బైక్ రైసింగ్ గాకుండా రన్నింగ్ రేస్‌లో పాల్గొని సామర్థ్యాలు నిరూపించు కోవాలని యువతకు సూచించారు. కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ రహదారి నియమాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే లక్ష్యంతో భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. మైనర్లు ప్రమాదకరంగా వాహ నాలు నడుపుతున్నారన్నారు. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా చని పోతే వారి వారి కుటుంబాల పరిస్థితి తారుమారు అవుతుందన్నారు. జిల్లాలో గత సంవత్సర కాలంగా 607 రహదారి ప్రమాదాలు జరిగితే, అందులో శిరస్త్రాణం, సీట్‌బెల్ట్ లేకపోవడంతోనే ఎక్కువ మంది మృత్యువాత పడ్డారన్నారు. శిరస్త్రాణం లేకుండా ప్రయాణిస్తే రూ.వెయ్యి జరిమానాతో పాటు, మూడు నెలలు లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబం ధనలు ఉల్లంఘించే వారి ఫొటో తీసి ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులో తీసుకువస్తా మన్నారు. సభలో ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, రాష్ట్ర టెక్నా లజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొని రహదారి భద్రతపై ప్రసంగిం చారు. అనంతరం యువత, విద్యార్థులతో రహదారి భద్రత ని బంధనలు ఖచ్చితంగా పాటి స్తామని ప్రతిజ్ఞ చేయించారు.


ప్రతిజ్ఞ చేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, కమిషనర్ శ్రీనివాసులు ఎమ్మెల్యేలు రామాంజనేయులు, శ్రావణ్‌కుమార్, మాధవి తదితరులు

శిరస్త్రాణంపై అవగాహన ర్యాలీ

సమావేశం అనంతరం రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శిరస్త్రాణంపై ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని పెమ్మసాని, ప్రారంభించారు. అనంతరం హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, డీఆర్వో ఖాజావలి, జిల్లా ఉప రవాణా కమిషనర్ కే సీతారామిరెడ్డి, గుంటూరు, తెనాలి ఆర్డీవోలు సత్యనారాయణ ప్రసాద్, శ్రీహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పునాదుల్లో నీటిని తోడే పనులు

నాలుగో టవర్ వద్ద బయట పడిన నేల


నీరు బయటకు తోడేయటంతో నాలుగో టవర్ పునాదుల వద్ద బయటకు కనబడుతున్న నేల

తుళ్లూరు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ ఐదు టవ ర్‌ల నిర్మాణం కోసం గత టీడీపీ ప్రభుత్వంలో భారీ పునాదుల(రాఫ్ట్)తో ఫౌండేషన్ పనులు పూ ర్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు పునాదులను నీటిలో నానబెట్టింది. 20 అడుగులు నీటిలో పునాదులున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు అమ రావతి అభివృద్ధి పనులు పునఃప్రారంభంపై దృష్టి సారించారు. ఐదు టవర్లలో నీటిని తోడి నిర్మాణాలు ప్రారంభించాలని ఆదేశాలివ్వటంతో పునాదుల్లో నీటిని తోడేసే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మొదటి వారంలో ఒకటి, రెండు టవర్ల పునాదుల్లో నీటిని పూర్తిగా తోడేశారు. బుధవారం నాటికి మూ డు టవర్లలో నీటిని బయటకు పంపించే పనులు తుదిదశకు చేరుకు న్నాయి. పునాదుల పక్కన నేల కనబడుతోంది. నాలుగు రోజుల్లో మిగిలిన నీటిని కూడా బయ టకు పంపి నిర్మాణాలు చేయడానికి వీలుగా తయారు చేస్తామని సీఆర్డీఏ అధికారులు చెపుతు న్నారు. ఫిబ్రవరి రెండోవారంలో రాజధాని పనులు ప్రారంభమవుతాయని ఇటీవల పునాదుల్లో నీటినితోడే పనులు పరిశీలించిన మంత్రి నారాయణ ప్రకటించిన సంగతి తెలిసిందే.

నమ్మకమైన సేవకు ప్రతిఫలం ఆనందమే


వాక్యోపదేశం చేస్తున్న శామ్యూల్ కిరణ్

పెదకాకాని, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవ ఆధ్యాత్మిక సంఘ అభివృ ద్ధికి, మానవాళి సంక్షేమానికి చేస్తున్న నమ్మకమైన సేవకు ప్రతిఫలంగా దేవుడు తన ద యాకిరీటం, ఆనంద కిరీటం ప్రతి ఒక్కరికీ అందజేస్తారని బైబిల్ మిషన్ అధ్యక్షుడు, మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివ ర్సిటీ ఎదుట గత నాలుగు రోజులుగా జరుగుతున్న బైబిల్ మిషన్ మహోత్సవా లు బుధవారంతో ముగిశాయి. ముగింపు ప్రార్థనలో శామ్యూల్ కిరణ్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు మహోత్సవాలు దేవునికి మహిమకరంగా, ప్రజలందరికీ దీవెనకరంగా కొనసాగాయని అన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని దయలో వర్ధిల్లాలని అన్నారు. దైవ ప్రార్థన, దేవుని దీవెనలు, పరిశుద్ధుల ఆశీర్వాదాలతో ఈ సంవత్సరం మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఫాదర్ ఎం.దేవదాస్ మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితంలో కూ డా దేవదాస్ మాట ప్రోత్సాహం ఇచ్చిందని, క్రైస్తవ ఆధ్యా త్మిక శోభను సంతరించుకున్న బైబిల్ మిషన్ మహోత్స వాల దీవెనలు ప్రతి ఇంటికి చేరాలని ఆకాంక్షించారు.

వచ్చే మహోత్సవాల తేదీల్లో మార్పు

బైబిల్ మిషన్ అధికారుల సమ్మతితో 2026 బైబిల్ మిషన్ మహోత్సవాల నిర్వహణ తేదీలు స్వల్ప మార్పులు ఉన్నట్లు జె.శామ్యూల్ కిరణ్ వెల్లడించారు. ఆది, సోమ వారం దృష్టిలో పెట్టుకొని జనవరి 25 నుంచి 28వ తేదీ మధ్యాహ్నం వరకు సభ నిర్వహించాలని నిర్ణయించారు.

సీఎం చంద్రబాబు ప్రత్యేక కృతజ్ఞతలు

మహోత్సవాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ జె.శామ్యూల్ కిరణ్ హృదయ పూ ర్వక ధన్య వాదాలు తెలి పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, జిల్లా యంత్రాంగానికి, వివిధ కమిటీ సభ్యులకు కృతజ్ఞ తలు తెలిపారు. అనంతరం బైబిల్ మిషన్ మహోత్సవాల నివేదికను అందజేశారు. కార్యక్రమంలో బైబిల్ మిషన్ అధి కారులు, సెక్రటరీ కె. ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రట రీలు డి.సుధాకర్, జె.ఆగమనరావు, ఎం.రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు, యాజకులు,సేవకులు పాల్గొన్నారు.


మహోత్సవాలు ముగియడంతో తిరుగు ప్రయాణమైన భక్తులు

సదరమ్ సర్టిఫి'కేట్ల'పై విచారణ

» మండలాలవారీగా నోటీసులు జారీకి సిద్ధం
» ఇతర జిల్లాల వైద్యాధికారులతో పరిశీలన
» వచ్చే నెల నుంచి రిమ్స్, మార్కాపురం, గిద్దలూరు ఏరియా ఆస్పత్రులలో ప్రత్యేక కేంద్రాల ఏర్పాట్లు
» రేపటితో ముగియనున్న ఆరోగ్య పింఛన్ల విచారణ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): వివిధ రకాల వ్యాధుల పేరుతో సదరమ్ సర్టిఫికెట్లు పొంది పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల పైనా ప్రభుత్వం దృష్టిపెట్టింది. వారిని విచారణ చేసేందుకు వైద్యశాఖ ఏర్పాట్లు చేస్తోంది. అందుకోసం మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒంగోలులోని రిమ్స్‌తోపాటు మార్కాపురం, గిద్దలూరు ఏరియా వైద్యశాలలో లబ్ధిదారుల సదరమ్ సర్టిఫికెట్ల పరిశీలనతోపాటు ఇతర జిల్లాల నుంచి వచ్చే వైద్యాధికారులు పరిశీలన చేయనున్నారు. అందుకోసం ఇప్పటికే వైద్యశాఖ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో క్యాన్సర్, కళ్లు లేవని, దివ్యాంగులు, మూగ, చెవిటి తదితర రకాల సర్టిఫికెట్లతో పింఛన్లు పొందుతున్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ సానుభూతిపరులకు ఇష్టం వచ్చినట్లుగా సర్టిఫికెట్లు మంజూరు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఏడునెలల క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బోగస్ లబ్ధిదారులపై ప్రభుత్వానికి పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో ఇప్పటికే ఆరోగ్య పింఛన్ల లబ్ధిదారులు విచారణ చేపట్టారు. జిల్లాలో ఐదు బృందాలు ఇంటింటికి వెళ్లి విచారణ చేయగా అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి.

ఆరోగ్య పింఛన్లపై ముగుస్తున్న విచారణ

శుక్రవారంతో ఆరోగ్య పింఛన్లపై విచారణ ముగియనుండగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు ఆ విచారణ బృందం నివేదికలు ఇవ్వనున్నారు. ఆ నివేదికను కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వైద్యశాఖ అందజేయనుంది. ఈ విచారణ ముగింపు దశకు చేరుకోవడంతో మిగిలిన పింఛన్లపై వైద్యశాఖ దృష్టి కేంద్రీకరించింది. లబ్ధిదారులకు జిల్లాలోనే సదరమ్ సర్టిఫికెట్లు ఇవ్వడంతో ఇప్పుడు ఆ విచారణ ఆ అధికారులతో కాకుండా ఇతర జిల్లాల వైద్యాధికారులు చేయనున్నట్లు తెలిసింది. అందుకోసం ఇప్పటికే మండలాల వారీగా జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిసింది. డీఆర్‌డీఏ నుంచి అందుకు అవసరమైన జాబితాలను కూడా వైద్యశాఖ అధికారులు తెప్పించుకొని పరిశీలించినట్లు తెలిసింది. మండలాల వారీగా ఆ జాబితాలను పరిశీలించి సదరమ్ సర్టిఫికెట్లను పరిశీలించేందుకు ఎంపిక చేసిన వైద్యశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఎంపిక చేసిన మూడు కేంద్రాల్లో వైద్యాధికారులు సర్టిఫికెట్లను పరిశీలన చేయడంతోపాటు అవసరమైతే ఆయా ధ్రువీకరణ పత్రాల ఆధారంగా మరోసారి వైద్యపరీక్షలు చేయనున్నట్లు సమాచారం. అందుకోసం వైద్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఆ పరీక్షలు స్థానిక డాక్టర్లు చేస్తే వత్తిళ్లు వచ్చే అవకాశం ఉండటంతో ఇతర జిల్లాల వైద్యాధికారులను అందుకోసం నియమించినట్లు సమాచారం.



అత్యవసర ఆరోగ్యశ్రీని అందజేస్తున్న తహసీల్దార్ గోపీకృష్ణ

ఎమ్మెల్యే చొరవతో అత్యవసర ఆరోగ్యశ్రీ అందజేత

చీరాలటౌన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే కొండయ్య చొరవతో వైద్యం కోసం ఓ మహిళకు అధికారులు అత్యవసర ఆరోగ్యశ్రీ పత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొత్తపాలెంకు చెందిన నూతలపాటి ఫాతిమామేరి కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, వీరి అవగాహన లేమితో ఆరోగ్యశ్రీ పొందలేకపోయారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం అందనిద్రాక్షగా మిగిలింది. దీంతో మంగళవారం మండల పరిధిలోని దేవాంగపురిలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో నిర్మించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి గృహ నిర్మాణ మంత్రి పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాతిమామేరి బంధువులు మంత్రి, ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించారు. దీంతో వెంటనే స్పందించిన నాయకులు కలెక్టర్ వెంకటమురళికి సిఫార్స్ చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ గోపీకృష్ణ బుధవారం వారికి అత్యవసర ఆరోగ్యశ్రీ పత్రాన్ని అందజేశారు. దీంతో వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా అమావాస్య పూజలు



ప్రత్యేక అలంకరణలో వీరరాఘవస్వామి

చీరాలటౌన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వీరరాఘవ స్వామి దేవస్థానంలో బుధవారం ఘనంగా తై అమావాస్య పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొని స్వామిని అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి చిన్ని కృపారావు ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

టెక్నాలజీపై అవగాహనతో ఉన్నత శిఖరాలు



ముగింపు వర్క్‌షాపులో జ్ఞాపికలను అందుకుంటున్న ప్రతినిధులు

చీరాలటౌన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక టెక్నాలజీపై అవగాహన ద్వారా ఉన్నత శిఖరాలు చవిచూడవచ్చని చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు మరియు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు పేర్కొన్నారు. కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న వీఎల్ఎస్ఐ డిజైన్ వర్క్‌షాప్ విజయవంతంగా బుధవారంతో ముగిసింది. ఈసందర్భంగా ప్రిన్సిపల్ డా.కె జగదీష్ మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన కల్కి టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ఈసిఈ మూడవ సంవత్సరం విద్యార్థులకు వర్క్‌షాపు జరిగినట్లు వివరించారు. ఈసిఈ విభాగాధిపతి డా.డి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శిక్షణ పొందిన అంశాలతో నూతన సాఫ్ట్‌వేర్‌లు సృష్టించి రాణించాలన్నారు. వర్క్‌షాపుకు డా.డివిఎన్ సుకన్య, కవిత కోఆర్డినేటర్‌లుగా వ్యవహరించారు. ముగింపు సభలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బరితెగిస్తున్న ఇసుకాసురులు



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్ వద్ద ఎస్సై వెంకటేశ్వర్లు

వేటపాలెం(చీరాలటౌన్), జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : అధికారులు చర్యలు కట్టుదిట్టం చేసిన ఇసుక అక్రమార్కులు పోలీసు, రెవెన్యూ అధికారుల కళ్లు గప్పే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఏదోమూల ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఈక్రమంలోనే వేటపాలెం జాతీయ రహదారిలో అర్ధరాత్రి ఇసుక రవాణా సాగిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకుని ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించారు. అలాగే ఒకరిపై కేసు నమోదు చేశారు.

వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

మేదరమెట్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : వరి పంట గింజ గట్టిపడే దశలో పురుగులు కంకులను నష్టపరచకుండా సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండలంలోని బొడ్డువానిపాలెం, తమ్మవరం గ్రామాల్లో చెరువు, బోర్లు కింద సాగుచేసిన వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతలతో ఆయన మాట్లాడుతూ గింజ గట్టి దశపడే దశతో రెల్లు లాల్బు పురుగు ఆశిస్తుందని దాని నివారణకు ఎకరానికి క్లోరో పైరిపాస్ 500 మి.లీ. లేదా ప్రొపెనోపాస్ 400 మి.లీ. 200లీటరుల నీటిలో కలిపి సాయంత్రం వేళ పిచికారీ చేసుకోవాలని తెలిపారు. నాణ్యమైన దిగుబడిని సాధించడం కోసం సరైన సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌ఏ ఆఫ్రిన్, ఎంపీ ఈవో హసీనా, ఎఎంసీ సిబ్బంది యలమంద, రైతులు పాల్గొన్నారు.

కందుల విక్రయానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

పీసీపల్లి, జనవరి29(ఆంధ్రజ్యోతి) : కంది పంటను సాగు చేసిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.ప్రకాశరావు చెప్పారు. మండలంలోని నేరేడుపల్లి, మురుగుమ్మి గ్రామాల్లో రైతులు సాగుచేసిన కంది పైరును బుధవారం ఆయన పరిశీలించారు.

రీ-సర్వేలో భూ వివాదాలు లేకుండా చేయాలి



అంబడిపూడిలరీసర్వేను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

బల్లికురవ. జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : భూ సర్వేలో గ్రామాలలో ఎలాంటి భూ వివాదాలు లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు కోరారు. బుధవారం మండలంలోని గుంటుపల్లి రెవెన్యూ పరిధిలోని అంబడిపూడిలో జరుగుతున్న రీ సర్వేను ఆర్డీవో పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీవో సర్వే చేస్తున్న టీంలతో మాట్లాడుతూ సర్వే చేసే సమయంలో అక్కడ ఉన్న రైతులకు నోటీసులు అందించి వారి సమక్షంలో కొలతలు వేయాలన్నారు. అలానే ప్రభుత్వ భూములు అక్రమించుకొని సాగు చేస్తే వారిని నమోదు చేయవద్దు అన్నారు. తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన భూములకు వారి కుమారులు హక్కులు ఉంటే రికార్డులో నమోదు చేయాలన్నారు. ఎక్కడ వివాదాలు లేకుండా సర్వే పూర్తి చేయాలన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చేయాలన్నారు. ఎక్కడ చెడ్డ పేరు లేకుండా సిబ్బంది పనిచేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ రవినాయక్, సర్వే డీటీ ప్రహర్ష పాల్గొన్నారు.

అత్యవసర పనులకు రూ.26.14 కోట్లు

» జలవనరులశాఖ ప్రతిపాదన
» నీటి సంఘాలకు అప్పగించే అవకాశం

ఒంగోలు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది సాగునీటి సరఫరాపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. అధ్వానంగా ఉన్న నీటి సరఫరా కాలువలు, ఇతర వనరులకు అత్యంత అవసరంగా చేయాల్సిన పనులపై యంత్రాంగం నుంచి ప్రతిపాదనలు కోరింది. వైసీపీ పాలనలో సాగునీటి వనరుల నిర్వహణ దారుణంగా మారింది. కనీసం కాలువల్లో చిల్లచెట్ల తొలగింపు, పూడికతీత, అక్కడక్కడ దెబ్బతిన్న షట్టర్లు, డ్రాపుల మరమ్మతుల వంటి చిన్న చిన్న పనులకు కూడా నిధులు ఇవ్వలేదు. దాని వల్ల పొలాలకు నీరు చేరే క్రమంలో సగం నీరు వృథాగా పోయేది. జిల్లాలోని సాగర్ కాలువల్లో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపించింది. ఈక్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణం చేయాల్సిన పనులపై మూడు మాసాల క్రితమే దృష్టిసారించి ప్రస్తుత సీజన్‌లో నీటి సరఫరాకు ఉన్న ఆటంకాలను తొలగించింది. అలా ఉమ్మడి జిల్లాలో రూ.12 కోట్లతో పనులు చేశారు.

ప్రతిపాదనలు పంపిన అధికారులు

కాగా అనేకచోట్ల మేజర్, మైనర్ కాలువలు అధ్వానంగా ఉన్నాయి. ఎన్ఎస్‌పీ పరిధిలోని ప్రధాన కాలువలతోపాటు మేజర్లు, మైనర్లు చిల్లచెట్లతో నిండిపోవడం, పూడిక పేరుకుపోయి గుర్రపుడెక్క వంటివి పెరిగాయి. దీంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడటంతోపాటు షట్టర్లు, డ్రాపులు దెబ్బతిని వృథాగా నీరు పోతోంది. అలాగే మీడియం వనరుల కాలువల్లనూ ఇలాంటి పరిస్థితే ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహా ఉండటాన్ని గుర్తించిన ప్రభుత్వం ఆ పనులు చేపట్టి వచ్చే ఏడాది (2025-26) పంటలకు నీటి సరఫరా సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటోంది. ఆ తరహా పనులపై అధికారులను ప్రతిపాదనలను కోరింది. గత పక్షంరోజులుగా జలవనరులశాఖ అధికారులు ఈ ప్రతిపాదనలపై కసరత్తు చేసి ఒంగోలు సర్కిల్‌తో ఉన్న ఉమ్మడి జిల్లాలో ఎన్ఎస్‌పీ అలాగే మీడియం ఇరిగేషన్ పరిధిలో మొత్తం రూ.26.14 కోట్లతో అత్యవసర పనులు చేపట్టాలని ప్రతిపాదించారు.

సాగునీటి సంఘాలకు పనులు

అందులో భారీ నీటివనరుల విభాగంలో ఉండే ఎన్ఎస్‌పీ కింద రూ.12.93కోట్లు ప్రతిపాదించగా చీమకుర్తి డివిజన్‌లో రూ.7.68 కోట్లు, అద్దంకి డివిజన్‌లో రూ.3.20 కోట్లు, దర్శి డివిజన్‌లో రూ.2.05 కోట్లు అవసరంగా నివేదించారు. మీడియం ఇరిగేషన్‌లో రూ.13.21 కోట్లకు ప్రతిపాదించగా ఒంగోలు డివిజన్ పరిధిలో రూ.8.26కోట్లు, రాళ్లపాడు పరిధిలో రూ.3.95కోట్లు, మార్కాపురం డివిజన్‌కు రూ.కోటి అవసరంగా పేర్కొన్నారు. ఈ పనులను సాగునీటి సంఘాల ద్వారా చేపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఈ తరహా పనులను నీటిసంఘాలతో చేపించారు. ఈసారీ వాటిని ఇవ్వనున్నట్లు సమాచారం. గతంలో రూ.5లక్షల వరకు ఉండే పనిని టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిపై చేపించగా ఈసారి ఆ మొత్తాన్ని రూ.10లక్షలకు పెంచారు. కొత్తగా ఎన్నికైన సాగు నీటి సంఘ కమిటీలకు ఈ పనులు దక్కనున్నాయి.

కనిగిరిలో గొర్రెల మండి రాష్ట్రానికే ఆదర్శం



గొర్రెలమండిని పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లోని గొర్రెలమండి ఏర్పాటు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా చెప్పారు. కనిగిరిలో వివిధ కార్యక్రమాలపై వచ్చిన ఆమె పొదిలి రోడ్డులోని పొగాకు బోర్డు ఎదురు డాక్టర్ ఉగ్ర చొరవతో ప్రారంభమైన గొర్రెల మండిని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గొర్రెల పెంపకం చేస్తూ జీవనం చేసే వేలాది కుటుంబాల సంక్షేమం కోసం ఎమ్మెల్యే ఉగ్ర పాటుపడుతున్నారన్నారు. జిల్లాలో గొర్రెల పెంపకందారులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో కూడా మండీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, సానికొమ్ము తిరుపతి రెడ్డి, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, నారపరెడ్డి(యడవల్లి) శ్రీనివాసులు రెడ్డి, బాలు ఓబులురెడ్డి, నంబులు కొండయ్య, నంబలు వెంకటేశ్వర్లు, తమ్మినేని వెంకటరెడ్డి, తాతపూడి స్టాలిన్, శ్యామల చినవెంకటేశ్వర్లు, గాయం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

1న జిల్లాలో గృహప్రవేశాలు

2,944 లబ్ధిదారుల

చేతికి ఇళ్ల తాళాలు అప్పగింత

ఒంగోలు నగరం, జనవరి 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీన సామూహిక పక్కా గృహాల ప్రారంభోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు గృహనిర్మాణశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, పక్కాగృహాల లబ్ధిదారులను ఈ వేడుకలో భాగస్వాములను చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా చర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రభుత్వం మంజూరుచేసిన పక్కాగృహాల్లో 2,944 నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ గృహాలను ఒ కటో తేదీన ప్రారంభించి తాళాలు అందజేయనున్నారు. కార్యక్రమాన్ని ప్రభుత్వం గత నెలలోనే నిర్వహించాలని చూసింది. కాని అనివార్య కారణాలతో వాయిదా వేసింది. ఫిబ్రవరి ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్ల గృహప్రవేశాల నేపథ్యంలో జిల్లాలో 2,944 గృహాలు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేశారు. కార్యక్రమంలో జిల్లాలో మార్కాపురం నియోజకవర్గంలో అత్యధికంగా 677 పక్కాగృహాల్లో ప్రవేశాలను నిర్వహిస్తుండగా అత్యల్పంగా కొండపి నియోజక వర్గంలో 141 ఇళ్లల్లో ప్రవేశాలను నిర్వహించనున్నారు.

కలప దొంగలు

» చెరుకూరు చెరువులో తుమ్మ, చిల్లచెట్ల నరికివేత
» రూ.43లక్షల వరకూ అమ్మకం
» పంచాయతీకి రూపాయి కూడా జమ చేయని వైనం
» ఆర్డీవోకు ప్రజల ఫిర్యాదు
» సాగునీటి సంఘం అధ్యక్షుడి పాత్ర ఉందని ఆరోపణ

పొన్నలూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరుకూరు చెరువులో దొంగలు పడ్డారు. కలపను అక్రమంగా అమ్ముకుని పెద్దఎత్తున డబ్బులు స్వాహా చేశారు. దీనిపై చెరువు పరిధిలోని గ్రామాలకు చెందిన కొందరు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు నర్రా తిరుపతినాయుడి పాత్ర ఉందని వారు ఆరోపించారు. అందిన సమాచారం మేరకు.. చెరుకూరులోని సర్వే నంబర్ 674లో 284 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉంది. అందులో తుమ్మ, చిల్లచెట్లు ఉన్నాయి. వీటిని కొట్టుకునేందుకు అధికారికంగా అటవీ, ఇరిగేషన్ శాఖ అనుమతులతో గ్రామ పంచాయతీ తరఫున బహిరంగ వేలం పాట నిర్వహించి, అధిక ధరకు పాడుకున్న వారికి అనుమతి ఇవ్వాల్సి ఉంది. అయితే ఇక్కడ ఇదేమీ జరగలేదు. తాజాగా చెరువుకు ఏర్పడిన సాగునీటి సంఘం బాధ్యుడు చెరువులోని చెట్లను లోపాయికారీగా దాదాపు రూ.43 లక్షలకు విక్రయించినట్లు తెలుస్తోంది. పంచాయతీకి మాత్రం రూ.11లక్షలు మాత్రమే జమ చేసినట్లు సమాచారం. ఆకలప విలువ రూ.60లక్షలకుపైనే ఉంటుందని అంచనా. దీనిపై చెరువు పరిధిలోని రామన్నపాలెంతోపాటు చెరుకూరు, వెంకుపాలెం గ్రామాలకు చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులో చెట్లు విక్రయించడానికి వెంకుపాలెం గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవాల్సి ఉన్నప్పటికీ అలాంటిదేమీ లేకుండా నీటిసంఘం అధ్యక్షుడు ఏకపక్షంగా అమ్ముకోవడాన్ని ఆక్షేపిస్తున్నారు. ప్రభుత్వ ధనాన్ని అయన స్వాహా చేశారని ఆరోపిస్తున్నారు. దీనిపై చెరువు పరిధిలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన సురేష్ బాబు, దాచర్ల నరసింగరావు కనిగిరి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈవిషయమై కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

శాప్ చైర్మన్ రవినాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి



శాప్ చైర్మన్ రవినాయుడుని కలిసిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవి నాయుడుతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకొని మెరుగైన ఆరోగ్యంతో మెలిగేలా కృషి చేయాలన్నారు. యువత మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన ఏలూరి యూత్ ఫిట్‌నెస్ సెంటర్‌ను సందర్శించాలని, క్రీడా వికాస కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఇండోర్ స్టేడియంలను పెద్ద ఎత్తున నిర్మించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇసుక దర్శిలో ఏలూరి క్యాంపు కార్యాలయంలో యూత్ ఫిట్‌నెస్ కోసం జిమ్‌లను ఏర్పాటు చేయడంపై రవినాయుడు ఏలూరిని అభినందించారు.

వైసీపీ పాలనతో రాష్ట్రం అస్తవ్యస్తం

ఎమ్మెల్యే కొండయ్య



చీరాలటౌన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రమంతా జల్సాలతో, ప్రచారార్భాటలతో పాలన సాగించి ఆర్థిక విధ్వంసం సృష్టించినట్లు ఆరోపించారు. 10లక్షల కోట్లు అప్పులు చేయగా, ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు వడ్డీ భారంతో అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఐదేళ్లు అధికారం అడ్డం పెట్టుకుని ప్రజలకు తీరని ద్రోహం చేశారని, రూ.1,40,000వేల కోట్లు పెండింగ్ బిల్లులతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. జగన్ జల్సాలకు ప్రజా ధనం రూ.19870 కోట్లు దుర్వినియోగం చేసినట్లు చెప్పారు. సచివాలయాన్ని తాకట్టు పెట్టి అభివృద్ధిని అటకెక్కించినట్లు ఎమ్మెల్యే కొండయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



జాతీయ రహదారిలో మరమ్మతులు చేయిస్తున్న ఎస్సై చంద్రశేఖర్

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

ఈపూరుపాలెం(చీరాలటౌన్), జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాలపై పూర్తి స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఈపూరుపాలెం ఎస్సై అంబటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిలో గుంతలకు మరమ్మతులు చేయించారు. ప్రమాదాల నియంత్రణకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. స్టేషన్ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

పశు పోషణ అభివృద్ధే లక్ష్యం



పశుపోషకులకు మందులను అందజేస్తున్న ఎంపీడీవో సింగయ్య

అద్దంకిటౌన్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): గ్రామాలల్లో పశు పోషను మరింతగా అభివృద్ధి చేసి పాడి పరిశ్రమను పెంచి పోషకులకు ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని, పశు పోషకులందరు వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగపర్చుకోవాలని ఎంపీడీవో బత్తిన సింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొంగపాడు, మణికేశ్వరం గ్రామాలల్లో డాక్టర్ యం. సైదయ్య, డాక్టర్ ఇ. అశోక్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగపాడులో జరిగిన పశు ఆరోగ్య సిబిరాన్ని ఎంపిడీవో పరిశీలించారు. పశుపోషకులతో మాట్లాడారు. అందుతున్న సేవలు, కావాల్సిన సౌకర్యాలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం పశువైద్యశాఖ వైద్యులు, సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పశుపోషకులకు అవసరమైన మందులను ఎంపీడీవో చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, సహాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేగమే రోడ్డు ప్రమాదాలకు కారణం

ఇంకొల్లు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా డీసీఆర్ఎం కళాశాలలో బుధవారం విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమణయ్య మాట్లాడుతూ అతివేగం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ప్రతి ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. కారక్రమంలో ఎస్సై సురేష్, కళాశాల డైరెక్టరు చిలుకూరి శ్రీధరరావు పాల్గొన్నారు.

నిలిచిన ధాన్యం కొనుగోళ్లు

» ప్రభుత్వం కొనడం ప్రారంభించడంతో బహిరంగ మార్కెట్ లోనూ పెరిగిన ధర
» తాత్కాలికంగా ఆపడంతో ధరలు తగ్గుతాయని రైతుల్లో ఆందోళన

అద్దంకి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ధాన్యం కొనుగోలును చేపట్టడంతో బహిరంగ మార్కెట్‌లో ధరలు కూడా పెంచారు. అయితే గత వారం రోజులుగా అద్దంకి ప్రాంతంలో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో బయట మార్కెట్‌లో పెరిగిన ధరలు మరలా తగ్గుతాయేమోనని రైతులు అందోళన చెందుతున్నారు. బాపట్ల జిల్లాకు కేటాయించిన 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి అయింది. అదే సమయంలో అద్దంకిలో ధాన్యం కొనుగోలు చేస్తున్న రైస్‌మిల్‌లో కూడా ఇప్పటికే పరిమితికి మించి కొనుగోలు చేయడంతో చేతులెత్తేసినట్లు తెలుస్తుంది. సాగర్ ఆయకట్టు లో అద్దంకి ప్రాంతంలో వరినాట్లు ఆలస్యంగా వేయడంతో ప్రస్తుతం కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సమయంలో కొనుగోలుకు బ్రేక్ పడడంతో రైతులలో అయోమయం నెలకొంది. బహిరంగ మార్కెట్‌లో నెల రోజుల క్రితం ధాన్యం బస్తా 1400 రూపాయలు కాగా, ప్రభుత్వం 1740 రూపాయలు చొప్పున కొనుగోలు చేసింది. దీంతో బహిరంగ మార్కెట్‌లో కూడా ప్రస్తుతం 1700 రూపాయలకు చేరింది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసే రైస్ మిల్ నిర్వాహకులు కొనుగోలు నిలిపివేయడంతో రైతులు బయట మార్కెట్‌లో అవమ్ముకునేందుకు సిద్ధం కావాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిని అసరాగా తీసుకున్న దళారులు ధర లు తగ్గించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. బయట మార్కెట్‌లో అమ్ముకుంటే చెల్లింపులు ఆలస్యం కావంతో పాటు, నగదు కు గ్యారెంటీ కూడా ఉండే పరిస్థితి లేకపోవడం, గతంలో పలువురు దళారులు ధాన్యం కొనుగోలు చేసి బిసానా ఎత్తివేసిన సందర్భాలు కూడా ఉండటంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు వెంటనే పునః ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.


బల్లికురవ మండలంలో ఇళ్లల్లో నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలు

మిల్లు దగ్గరకు తోలినా పర్మిషన్ రాలేదని కాటా వేయలేదు



ధాన్యం ను 10 రోజుల కిందట అద్దంకిలోని రైస్‌మిల్ వద్దకు తీసుకెళ్లాను. గతంలో ఇచ్చిన టార్కెట్ పూర్తయిందని, మరలా అనుమతులు రాలేదని ధాన్యంను 10 రోజులుగా కాటాలు కూడా వేయలేదు. బయట మార్కెట్‌లో దళారులను నమ్మలేక ప్రభుత్వం అనుమతించిన మిల్‌లోనే అమ్ముకుందామనుకుంటే ఆలస్యం అవుతుంది. వెంటనే కొనుగోలు చేపట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

- బొబ్బాల లక్ష్మీనారాయణ, రైతు, కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ మండలం


కాకతీయ ఫౌండేషన్ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

కాకతీయ విద్యా ఫౌండేషన్ ద్వారా ఉచిత విద్య

చైర్మన్ సత్యనారాయణ

పంగులూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : కాకతీయ ఫౌండేషన్ ద్వారా కమ్మవారిలోని పేద విద్యార్థులకు ఉచిత విద్య, వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు కాకతీయ విద్యా ట్రస్ట్ చైర్మన్ గూడూరి సత్యనారాయణ అన్నారు. పంగులూరు కాకతీయ ఫౌండేషన్ సర్వసభ్య సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ స్థానికంగా 8 నెలల నుంచి కాకతీయ కిచెన్ సెంటర్ నిర్వహించడం అభినందనీయమన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులతో పాటు పేద విద్యార్థులకు 6,7,8 తరగతులలో చేరి ఉచిత విద్యా వసతి పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఉచిత విద్య, భోజన వసతితో పాటు కమ్యూనిటీ కిచెన్, క్రీడలకు ప్రోత్సాహం, ఆరోగ్య శిబిరాల నిర్వహణ లక్ష్యంగా కాకతీయ ఫౌండేషన్ సేవలిందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతమైన పంగులూరులో నిర్వహిస్తున్న కాకతీయ కిచెన్‌కు దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ట్రస్ట్ నిర్వహణకు భవన వసతి కల్పించి చేయూతనిస్తున్న చిలుకూరి శ్రీధర్, లక్ష్మిని అభినందించారు. కార్యక్రమంలో జగదీష్, పావులూరి బాపయ్య చౌదరి, విశ్రాంత ప్రొఫెసర్ బత్తుల వీరనారాయణ, బండారు రమేష్, ఆర్మీ సైంటిస్ట్ రాయిణి రామారావు, వీరరాఘవయ్య, జాగర్లమూడి సుబ్బారావు, తలపనేని రామాంజనేయులు, రాయిణి సుబ్బారావు, బాచిన ఆంజనేయులు, దేవి, హేమలత పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

పంగులూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూత ఇస్తున్నట్లు మాజీ సర్పంచ్, టీడీపీ నేత చక్రవరం శివరాజు అన్నారు. మండలంలోని బైటమంజులూరు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని శివరాజు ప్రారంభించారు. మండల పశు వైద్యాధికారి మురళీకృష్ణ తన సిబ్బందితో దూడలు, గొర్రెలకు నట్టల నివారణ మందు తాగించారు. గేదెలకు ఎద పరీక్షలు నిర్వహించి రోగనివారణ మందులు అందచేశారు. కార్యక్రమంలో లక్ష్మణరాజు, ప్రమీలా బాయ్, భాగ్యజ్యోతి, యశోద, పలువురు రైతులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండలం లోని కొప్పరం గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో గల పశువులు, మేకలు, గొర్రెలుకు టీకాలు వేశారు. పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. కార్యక్రమం లో పశు వైద్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి

డాక్టర్ బాల రాజేశ్వరి

పంగులూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : గర్భిణులు వైద్యుల సూచనలు పాటించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ బాలరాజేశ్వరి అన్నారు. ఆసుపత్రిలో బుధవారం గర్భిణులకు ఓజీటీటీ పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు తినాలన్నారు. బరువులు మోయకుండా స్వల్ప వ్యాయామం చేయాలని, భోజనం అనంతరం రెండు గంటలపాటు నిద్రతో కూడిన విశ్రాంతి అవసరమన్నారు. గర్భంలో ఉన్న బిడ్డకు ఆరోగ్యం కోసం ఐరన్ మాత్రలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో భారతి, హెల్త్ ఎడ్యుకేటర్ అనూరాధ, టెక్నీషియన్ హరిచంద్రన, క్రాంతి, పద్మావతి, రమాదేవి, హరిబాబు, రాజారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

వైభవంగా కదళీఫలార్చన



అద్దంకి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమవాస్య సందర్భంగా బుధవారం కదళీఫలార్చన పూజ వైభవంగా నిర్వహించారు. వేకువజామున స్వామి వారికి నిత్య పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 10వేల అరటిపండ్లతో 11 ఆవృత్తాలుగా వేదపండితులు, పూ జారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

అద్దంకిలో పురందరదాసుల ఆరాధన

అద్దంకి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : కన్నడ పద కవితా పితామహుడు పురందరదాసులఆరాధన కార్యక్రమాలను బుధవారం అద్దంకిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న పురందరదాసుల విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పురందరదాసుల కీర్తనలను గురించి వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం దాససాహిత్య ప్రాజెక్టు, శ్రీదాస భారతీయ జానపద కళాక్షేత్రం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాససాహిత్య భజన మండలి ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో పలు సాహితీ సంస్థల ప్రతినిధులు చెన్నుపల్లి నాగేశ్వరరావు, దేవపాలన, నీలంరాజు నాగేశ్వరరావు, జ్యోతి చంద్రమౌళి, చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, చెన్నుపాటి రామాంజనేయులు, గోగుల వీరాంజనేయులు, సుబ్బయ్య, బత్తుల బాబు, జ్యోతి రమేష్, మాదాల దానయ్య, వెంకటాద్రి, పుట్టా వీరాంజనేయులు, రామిశెట్టి రవి, జొష్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


పురందరదాసుల విగ్రహం ముందు సాహితీ సంస్థల ప్రతినిధులు

చురుగ్గా సీసీ రోడ్ల నిర్మాణం

» 34 పనులకు పూర్తయినవి 20
» నాణ్యతలో రాజీ పడొద్దన్న ఎమ్మెల్యే ఏలూరి


హీరో షోరూం పక్కన వీధిలో పూర్తయిన సీసీ రోడ్డు


మార్టూరు నేతాజీనగర్‌లో జరుగుతున్న రోడ్డు పనులు

మార్టూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాలలో సైడు కాల్వలతో పాటు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత నవంబర్‌లో మండలానికి 34 పనులు నిమిత్తం రూ.5కోట్ల నిధులు మంజూరయ్యాయి. మొత్తం 6.6 కిమీ పొడవుతో సీసీ రోడ్లు, 5.47 కిమీ పొడవుతో కాల్వలు నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని, సిమెంటు రోడ్లు నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక సమావేశంలో చెప్పారు. అదేవిధంగా గ్రామాలలో సిమెంటు రోడ్ల నిర్మాణం నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మండలంలో వేగవంతంగా సీసీ రోడ్లు నిర్మాణంపై నాయకులు, అధికారులు దృష్టి పెట్టారు. దాంతో ఇప్పటివరకు మండలంలో 34 పనులకు 20 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 14 పనులు చురుగ్గా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. మేజరు పంచాయతీ మార్టూరులో 10 పనులకు రూ.కోటి మంజూరు కాగా 9 పనులు పూర్తికాగా, చివరి పని నేతాజీనగర్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతున్నది. అదేవిధంగా రాజుపాలెం, ఇసుకదర్శి, నాగరాజుపల్లి, ద్రోణాదుల, కోలలపూడి, తాటివారిపాలెం గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణపనులు పూర్తయ్యాయి. మిగిలిన గ్రామాలలో కూడా ఈ నెలలో పూర్తిగా సిమెంట్ రోడ్డు నిర్మాణాలు పూర్తవుతాయని ఏఈ సుబ్బరాయశాస్త్రి తెలిపారు.


దత్తపాదుకా క్షేత్రంలో పూజలు చేస్తున్న సచ్చిదానందస్వామి

యువతలో పెరుగుతున్న ఆధ్యాత్మిక భావన

సచ్చిదానందస్వామి

అద్దంకి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : యువతలో ఆధ్యాత్మిక భావం పెరుగుతోందని మైసూరు అవధూత దత్త పీఠాధిపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. బుధవారం అద్దంకిలోని దత్తపాదుకా క్షేత్రంలో సచ్చిదానంద స్వామిజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాగసాగరం వినడం ద్వారా భక్తులకు ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. శ్రీ చక్రార్చన, ధన్వంతరీ రాగసాగర కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయానంద తీర్థస్వామి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బోర్లకు మరమ్మతులు

సంతమాగులూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో గ్రామంలో పాడైన బోర్లకు మరమ్మతులు చేయిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జిర్రా విజయబాబు తెలిపారు. రానున్న వేసవిలో గ్రామంలో తాగునీటికి సస్యలు ఎక్కడా తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో మరమ్మతులు చేయిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.


బొమ్మల సెంటర్‌లో స్వీట్లు పంచి పెడుతున్న తమ్ముళ్లు

బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డ్‌పై హర్షం

పర్చూరు, జనవరి 29(ఆంధ్రజ్యోతి) హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు ప్రకటించడం పట్ల తెలుగు తమ్ముళ్ల హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక బొమ్మల సెంటర్‌లో మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభానీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలను అభిమానులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొండ్రగుంటి శివనాగేశ్వరరావు, బి.సాంబశివరావు, మల్లాది సురేష్, షేక్ గౌస్, షేక్ హుస్సేన్, హుస్సేన్, చందనాల వెంకటేశ్వర్లు, దగ్గుబాడు బాజీ, సుభానీ, అమీన్‌బుడే పాల్గొన్నారు.

సర్పంచ్ పదవికి రాజీనామా చేసిన మహాలక్ష్మమ్మ

బల్లికురవ. జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామ సర్పంచ్ పసుమర్తి మహాలక్ష్మమ్మ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావుకు లెటర్ అందజేశారు. ఆరు మాసాల నుంచి అనారోగ్య కారణాలతో సర్పంచ్ మహాలక్ష్మమ్మ సెలవు పెట్టారు. దీంతో జిల్లా అధికారులు ఉప సర్పంచ్ ఉప్పుమాగులూరు శాంతికి ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలను అప్పగించారు. మంగళవారం తాను సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తు మహాలక్ష్మమ్మ అధికారులకు లేఖ అందజేశారు. గత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య జరిగిన ఒప్పందం మేరకే వైసీపీ పార్టీకి చెందిన సర్పంచ్ తన పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం.

రసాయన రహిత వ్యవసాయానికి ప్రోత్సాహం


చింతగుంపల్లెలో రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

అద్దంకిటౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : రసాయన రహిత వ్యవసాయాని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఏడీఏ కే ధనరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు పురుగు మందులు వాడకాన్ని తగ్గించుకోవాని ధనరాజ్ సూచించారు. శనగ, ఇతర పంటలను, గ్రామంలో పురుగు మందులు వాడకుండా సాగు చేస్తున్న పంటలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకట కృష్ణ, వీఏవో కోటేశ్వరరావు, వీఏఏ ఖాజాబి, రైతులు నాగరాజు పాల్గొన్నారు.

పంగులూరు : రైతులు రబీలో తాము సాగు చేసిన పంటలను ఈనెల 31లోగా పంట నమోదు చేసుకోవాలని ఏవో సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని రేణంగివరం, కశ్యాపురం గ్రామాలలో బుధవారం పొ లంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలసి సాగులో ఉన్న మొక్కజొన్న, పొగ తోటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శివాని, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

మార్టూరు : రబీలో సాగు చేసిన పంటల వివరాలను రైతులు నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి బీ అంజిరెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని బొల్లాపల్లి, తాటివారిపాలెంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల పొలాలకు వెళ్లి శనగ, మొక్కజొన్నను పరిశీలించారు. శనగకు బెట్ట దశకు వచ్చే అవకాశం ఉందని, తాలు వచ్చే అవకాశం ఉందని అందుకు నివారణ మార్గాలను రైతులకు సూచించారు. అదేవిధంగా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణా మార్గాలను తెలిపారు. కార్యక్రమంలో వీఏఏ చైతన్య, వీరవల్లి కృష్ణమూర్తి రైతులు పాల్గొన్నారు.

చినగంజాం : మండలంలోని చింతగుంపల్లెలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి, డాట్ సెంటర్ శాస్త్రవేత్త ఉష శనగ సాగులో ఉన్న పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రత్నకుమారి, ఉష మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రసాయానిక ఎరువుల వాడకాని తగ్గించాలని అన్నారు. శనగపంటలో ఎండు తెగులు పంట మార్పిడి పద్ధతి ద్వారా నివారించవచ్చునని తెలిపారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. గ్రామ సర్పంచ్ యార్లగడ్డ సత్యానారాయణరావు, ఏవో కే.భాస్కరరావు, వీఏఏ సంధ్య రైతులు పాల్గొన్నారు.


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అష్టలక్ష్మి ఆలయం

రేపు అష్టలక్ష్మి ఆలయ ప్రతిష్ఠోత్సవం

» రుత్వికుల నేతృత్వంలో హోమాలు
» ప్రారంభమైన ప్రత్యేక పూజలు

పర్చూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : రూ.4కోట్ల వ్యయంతో కల్యాణ వేంకటేస్వర స్వామి సమేత అష్టలక్ష్మి దేవాలయం పర్చూరులో రూపుదిద్దుకుంటోంది. ఈనెల 31న ఆలయ ప్రతి ష్ఠోత్సవం సందర్భంగా రుత్వికుల నేతృత్వంలో అత్యంత ఘనంగా పూజాకార్యక్రమాలు చేపడుతున్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం విశేష హోమాలు, నిర్వహించారు. స్వామివార్ల ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రతిష్ఠా కార్యక్రమ వేడుకలకు అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీతో పాటు దత్త విజయానంద తీర్థ స్వామిజీ హాజరు కానున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పాబోలు వెంకట సత్యనారాయణ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గోశాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయ ప్రతిష్ఠా పూజాకార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి.

తహసీల్దార్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు


తహసీల్దార్‌ని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

చినగంజాం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావుని పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న తహసీల్దార్‌ని టీడీపీ నాయకులు కలిసి సన్మానించి, మిఠాయి తినిపించి, అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కోకి భాస్కరరెడ్డి, వాటుపల్లి ఏడుకొండలు, దండుప్రోలు తిరుపతిరావు, రేవు నాంచార్లు, కొక్కిలిగడ్డ విష్ణు, కే.రామాంజనేయులు, పలు గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి


డాక్యుమెంట్స్ చూపుతున్న మాజీ కౌన్సిలర్‌లు

చీరాలటౌన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : తమ పొలాన్ని ఆక్రమించేందుకే కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్‌లు శీలం శ్యామ్‌బాబు, పంచుమర్తి సాయి అన్నారు. మండల పరిధిలోని ఈపూరుపాలెంలో వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణాలు ఇప్పటికే జరుగుతున్నాయి. ఈక్రమంలో ఆ సమీపంలో ఉన్న 65 సెంట్ల భూమిపై ఇప్పటికే వీరికి మరో వర్గానికి వివాదం జరుగుతోంది. ఈనేపథ్యంలో రెండు వర్గాలు ఇప్పటికే జిల్లా అధికారులను సంప్రదించి ఫిర్యాదులు చేసుకున్నారు. అలాగే కౌన్సిలర్ స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు స్థానిక అంబేడ్కర్ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులు న్యాయపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

అద్దంకిటౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులో ఫిబ్రవరి మొదటివారంలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సీహెచ్.గంగయ్య కోరారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ ఈ నెల 29 నుంచి పోలవరం ప్రాజెక్టు వద్ద నుంచి ప్రారంభించే జాతాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రావులపల్లి కోటేశ్వరరావు, కే. రఘుచంద్, బీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

యువకుడి మృతి

సంతమాగులూరు, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన బండారు ఫణీంద్ర మృతి చెందాడు. ఏల్చూరు నుంచి ట్రాక్టర్‌ను తీసుకుని వస్తుండగా, పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం గంటవారిపాలెం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, అక్కడికక్కడే మృతి చెందాడు.

బెల్టు షాప్‌పై దాడులు.. ఒకరి అరెస్ట్

చీరాలటౌన్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండల పరిధిలోని కొత్తపాలెంలో బెల్టు షాప్‌పై ఎక్సైజ్ శాఖ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈక్రమంలో కిషోర్ అనే వ్యక్తి వద్ద 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఘటనపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు.


పట్టుబడిన వ్యక్తితో ఎక్సైజ్ పోలీసులు